

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 278 బుధవారం 07 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు



- ఈనెల 15 నుంచి స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలు
- డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలి
- స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు
- ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్రపతి
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

అమరావతి

డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఇందుకు గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యతాప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ-కామర్స్, సిగ్నేచర్ స్టోర్లు, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్ - మిగతా3లో



ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

- రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి
- రాష్ట్రంలో 6 నూతన నగర వనాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్
- ప్రజలు ప్రకృతికి దగ్గరైతే ఆరోగ్యం కూడా దగ్గరవుతుంది



అమరావతి

ప్రకృతి మనకు ఇచ్చిన అటవి సంపదను కాపాడుకునేలా, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వర్చువల్?గా ప్రారంభించారు. ఇప్పటివరకు 25 నగర వనాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి, మంచి ఆరోగ్యాన్ని అందించడంలో నగర వనాలు ఉపకరిస్తాయన్నారు. ఎకో టూరిజం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోందని పవన్ అన్నారు. నల్లమల నుంచి - మిగతా3లో

'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ



- ఏపీలో 'స్త్రీశక్తి' స్కీమ్ మరో రికార్డ్
- 100 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు
- రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది
- గతేడాది ఆగస్ట్ 15న దీన్ని ప్రారంభించారు
- తాజాగా 100 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు దాటి సరికొత్త మైలురాయిని చేరుకుంది.

విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమోక్రసీ పేరుతో దిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్






భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

స్థానిక సమరానికి కూటమి సిద్ధం

- సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- స్థానాల సర్దుబాటుపై చర్చ
- స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు.
- రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం.
- సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ



అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఆశిస్తున్న స్థానాల జాబితాను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కూటమి సమన్వయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కీలక అడుగు వేశారు. సీట్ల సర్దుబాటు నుంచి బీసీ రిజర్వేషన్ల వరకు మూడు పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి బలాబలాలపై ఇద్దరు నేతలు దాదాపు రెండు గంటల పాటు వన్ టు వన్‌గా చర్చించారు. ఈ భేటీకి కొనసాగింపుగా రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే కూటమి వ్యూహం, స్థానాల పంపకం, సమన్వయ యంత్రాంగాన్ని ఒక కొలిక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఇద్దరి అధినేతల భేటీ సాగింది. స్థానిక సమరానికి కూటమి సిద్ధమవుతున్న వేళ అమరావతిలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల అంతర్గత భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. తమ నివాసానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి - మిగతా3లో

మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ



ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడం సహా మహిళల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకాన్ని గతేడాది ఆగస్ట్ 15న అమల్లోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా అతివలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయొచ్చు. పక్క ఊరో, తాలుకా కేంద్రమో జిల్లా కేంద్రానికో కాదు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఎప్పుడైనా బస్సు ఎక్కొచ్చు. పేద, పెద్ద అనే తేడా లేదు. గుర్తింపు కార్డు చూపిస్తే చాలు. పైసా చెల్లించాల్సిన పనిలేదు. తద్వారా మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందుతూ కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నారు.

దీంతో ఈ పథకం సూపర్ డూపర్ హిట్ అయింది. ఫలితంగా కోట్లాది మంది మహిళల మనసులను స్త్రీ శక్తి పథకం చూరగొంటోంది. తద్వారా ఐదేళ్లుగా బోసిపోయిన బస్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. వెలవెలబోయిన బస్సులు కళకళలాడుతున్నాయి. ఎటు చూసినా మహిళా ప్రయాణికులే. వందలు, వేలు కాదు. లక్షల్లో ప్రయాణికులు పోటెత్తుతున్నారు. కుటుంబ సమేతంగా బస్టాండ్ల బాట పడుతున్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు కిటకటలాడుతున్నాయి. నాడు మొదలైన రద్దీ నేటికీ కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిస్తూ పథకాన్ని పరుగులు పెట్టిస్తోంది.

100 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు

తాజాగా స్త్రీశక్తి పథకం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలను మహిళలు వినియోగించుకున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. ఈ ప్రయాణాలతో అతివలకు రూ.3500 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందని చెప్పారు. ఏపీలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిన మొత్తం రూ.2160 కోట్లని కొనకళ్ల నారాయణరావు వెల్లడించారు.

మరోవైపు స్త్రీశక్తి పథకం ప్రారంభానికి ముందు ఆర్టీసీ బస్సుల్లోఆక్యుపెన్సీ రేషియో 60 శాతం దాటేది కాదు. ఇప్పుడు ఏకంగా 92 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వాహనాలు, సొంత వాహనాల్లో వ్యయ ప్రయాసలతో ప్రయాణించే మహిళలంతా వాటిని పక్కన పెట్టి ఆర్టీసీ బస్సెక్కుతున్నారు. ప్రస్తుతం బస్సుల్లో 63 శాతం సీట్లలో అతివలు ప్రయాణిస్తుండగా 37 శాతం పురుషులు ప్రయాణిస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీ లాభాల పట్టింది.

అంతేకాక రాష్ట్రంలో ప్రైవేట్, వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గుముఖం పట్టింది. ఫలితంగా కాలుష్యం, రహదారి ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతోంది.

స్త్రీశక్తి పథకానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. ఇందుకోసం ఆ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆర్టీసీకి ఎక్కడా నిధుల సమస్య రాకుండా శ్రద్ధ తీసుకుంది. సంస్థ పడే భారాన్ని తానే భరిస్తోంది. ముందుగానే నిధులు మంజూరు చేస్తోంది. బస్సుల కొనుగోలు సహా నిర్వహణకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సర్కార్ నిధులు అందుబాటులో ఉంచింది. ఫలితంగా గత ప్రభుత్వ నిరంకుశ విధానాలతో కునారిల్లిన ఆర్టీసీకి శక్తినిచ్చింది. దూరమైన కోట్లాది ప్రయాణికులను దగ్గర చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. మరిన్ని బస్సులు పెంచడం సహా సదుపాయాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటోంది.

వంద కోట్ల మైలురాయిపై సీఎం స్పందన : స్త్రీశక్తి ద్వారా బస్సుల్లో ప్రయాణించే మహిళల ఉచిత ప్రయాణాలు వంద కోట్ల మైలురాయిని చేరుకుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్సుల్లో ప్రయాణించే మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రోజుకు 24 లక్షల మంది అతివలు ఉచిత బస్సును వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఈ పథకం రాష్ట్ర మహిళల జీవితాల్లో భాగమైందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా చంద్రబాబు పోస్ట్ చేశారు.

'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ లభిస్తోంది. వందకోట్ల ఉచిత ప్రయాణాల పూర్తికావడం చారిత్రాత్మక మైలురాయి. మహిళలపై ఆర్థిక భారం తగ్గించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఈ పథకం మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం. ఈ విజయానికి కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు. దీనిని మరింత మెరుగ్గా అమలుచేసి, అతివలకు మెరుగైన సేవలు అందిస్తామని' రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి తెలిపారు. మహిళలపై ఆర్థిక భారం తగ్గించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఈ పథకం మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం. ఈ విజయానికి కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు. దీనిని మరింత మెరుగ్గా అమలుచేసి, అతివలకు మెరుగైన సేవలు అందిస్తామని' రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి

కొత్తగా పెన్షన్లకు 14 లక్షల దరఖాస్తులు
ఆరంచెల తనిఖీ, డిజిటల్ ఫిల్టరేషన్



విజయవాడ : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పెంపుతో పాటు కొత్త పింఛన్ల మంజూరు అంశం అధికార కూటమి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. ప్రభుత్వం కొత్త దరఖాస్తులను ఆహ్వానించడంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 13.65 లక్షల కంటే ఎక్కువ అప్లికేషన్లు వచ్చి పడ్డాయి. నెలకు ప్రాథమిక పింఛను మొత్తాన్నే రూ. 4,000కు పెంచడంతో, ప్రభుత్వ ఖజానాపై ఇప్పటికే ప్రతినెలా రూ. 2,700 కోట్లకు పైగా భారం పడుతోంది. ఈ నేపథ్యంలో దాదాపు 14 లక్షలకు పైగా వచ్చిన కొత్త దరఖాస్తులన్నింటికీ ఆమోదం తెలిపి పింఛన్లు ఇవ్వడం అనేది నిధుల కొరతతో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఏమాత్రం సాధ్యంకాని పని.మరోవైపు, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హులకు భారీగా పింఛన్లు ఇచ్చారనే విమర్శలు ఉన్నప్పటికీ, వాటిని తొలగిస్తే రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వస్తుందనే భయం ప్రభుత్వంలో కనిపిస్తోంది. లక్షలాది మంది పాత లబ్ధిదారుల పింఛన్లను ఒకేసారి రద్దు చేస్తే, లబ్ధిదారులు వీధిలోకి రావడం, ప్రతిపక్షాలు దానిని ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవడం ఖాయం. అందువల్ల పాత లబ్ధిదారుల విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది. ఫలితంగా అనర్హుల పింఛన్లు కొసాగుతుండటం క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.ఈ పరిస్థితి అధికార పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. గతంలో ప్రత్యర్థి పార్టీకి మద్దతుగా ఉన్నవారికి పింఛన్లు అందుతున్నాయి.. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడిన మాకు, మా సానుభూతిపరులకు కొత్త పింఛన్లు రాకపోతే మేమేం చేయాలి? అని కూటమి కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. తమకు దక్కాల్సిన న్యాయం జరగకపోతే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి సహకరించడం కష్టమని కిందిస్థాయి నాయకులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామం శ్రేణులను ఏకం చేయడంలో స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు పెద్ద సమస్యగా పరిణమించింది. ఈ సంక్లిష్ట సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఆరంచెల తనిఖీ, డిజిటల్ ఫిల్టరేషన్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలో దాదాపు 1.42 లక్షల దరఖాస్తులను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల స్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయనే కారణంతో పక్కన పెట్టారు. భూమి పరిమితి, విద్యుత్ వాడకం, ఆదాయ పన్ను, నాలుగు చక్రాల వాహనాలు వంటి సాంకేతిక ప్రామాణికాలను కఠినతరం చేసి.. అర్హత లేని వారి దరఖాస్తులను సాంకేతిక కారణాలతో తిరస్కరించడం ద్వారా రాజకీయ కక్ష సాధింపు కాదు, నిబంధనల ప్రకారమే జరిగింది అని చెప్పే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందిఅంతేకాకుండా, ఒకే విడతలో అందరికీ పింఛన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి, దశలవారీగా మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి విడతలో అత్యంత పేదలు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి, మిగిలిన వారి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం ద్వారా తాత్కాలికంగా ఉపశమనం పొందాలని చూస్తోంది. అలాగే, పాత పింఛన్లలో తీవ్రమైన బోగస్, రీ-వెరిఫికేషన్‌లో తేలిన కొన్ని స్పష్టమైన అనర్హతల ఆధారంగా మాత్రమే తొలగింపులు చేపట్టి, ఆ ఖాళీలలో క్రమంగా కొత్త కార్యకర్తలు లేదా నిజమైన అర్హులను భర్తీ చేసే మార్గాన్ని అనుసరించే అవకాశం ఉంది. కొత్త పింఛన్ల అంశం ప్రభుత్వానికి ఒక వైపు ఆర్థిక భారాన్ని, మరోవైపు స్వపక్ష కార్యకర్తల ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. సాంకేతిక కారణాలతో ఫిల్టర్ చేయడం వల్ల తాత్కాలికంగా సమర్థించుకున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న నిజమైన అర్హులు, పార్టీ కార్యకర్తలను సంతృప్తి పరచడం కూటమి నాయకత్వానికి పెద్ద పరిక్షే. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ 'పింఛన్ల చిక్కుముడి'ని ప్రభుత్వం ఎలా విప్పుతుందనేది ఆసక్తికరంగా మారింది.

అమరావతికి 17 ఇంటర్ ఛేంజ్ లు

నెల్లూరు : అమరావతి చుట్టూ బౌటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే నగరం భవిష్యత్తును ముందుగానే గురించి ఏకంగా 17 చోట్ల ఇంటర్ చేంజ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా 189.93 కిలోమీటర్ల మేర ఆరు వరసలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. మొత్తంగా యాక్సిస్ కంట్రోల్ ఓ ఆర్ ఆర్ లోకి వాహనాలు ప్రవేశించాలి అంటే. . అందులో నుంచి బయటికి రావాలంటే సరే ఇంటర్ చేంజ్ ల వద్ద మాత్రమే అవకాశం ఉంటుంది. బౌటర్ రింగ్ రోడ్డు 6 జాతీయ రహదారులను క్రాస్ చేస్తుంది. వీటిలో 8 చోట్ల డబుల్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ లు నిర్మిస్తున్నారు. రాష్ట్ర.. జిల్లా రోడ్లను క్రాస్ చేసే ప్రాంతాలలో సింగిల్ ఇంటర్ చేంజ్.. 8 రోటరీ ఇంటర్ చేంజ్ లు నిర్మించబోతున్నారు.గతంలో 19 ప్రాంతాలలో ఇంటర్ చేంజ్ లు నిర్మించాలని అనుకున్నారు. ప్రాజెక్టు ఖర్చు మొత్తం 38,450 కోట్లు ఉండడంతో.. దీనిని తగ్గించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో.. మళ్లీ మార్పులు చేశారు.. బౌటర్ రింగ్ రోడ్డు లోపల వైపు మాత్రమే సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. బయటి వైపు సర్వీస్ రోడ్ల ప్రతిపాదనను పూర్తిగా తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు అలాగే బౌటర్ రింగ్ రోడ్ లో తెనాలి సమీప నుంచి చెన్నై, కోల్కతా హైవేలో కాజా వరకు దాదాపు 17.5 కిలోమీటర్ల మేర ఆరు వరుసలలో అనుసంధాన రహదారి నిర్మాణాన్ని కూడా పక్కన పెట్టారు. ఫలితంగా రెండు ఇంటర్ చేంజ్ లు తొలగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనివల్ల ఇంటర్ చేంజ్ ల సంఖ్య 17 కు తగ్గింది. మొత్తానికి ప్రాజెక్టు ఖర్చు కూడా 30, 491 కోట్లకు పరిమితమైంది.



స్థానిక సమరానికి కూటమి సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు పవన్ కల్యాణ్ వాహనం వరకూ వెళ్లి వీడ్కోలు పలికారు. పవన్‌కు అల్పాహార విందు ఇచ్చిన చంద్రబాబు దాదాపు 2 గంటల పాటు వివిధ అంశాలు చర్చించారు.

ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు. ఆ చర్చలను రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో ఎవరు ఎక్కడ పోటీ చేయాలన్న అంశంతో పాటు సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన పరిణామాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అక్టోబర్ 9న సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జరగనుంది. దీంతో రిజర్వేషన్ల తుది రూపు స్థానిక ఎన్నికల సీట్ల కసరత్తుపైనా ప్రభావం చూపే అంశంగా అధినేత ల భేటీ మారింది. జనసేన ఆశిస్తున్న స్థానాలపై ఇద్దరి అధినేతల మధ్య కీలక చర్చ జరిగినట్లు రెండు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల సమన్వయ కమిటీ సమావేశంలో పవన్‌కల్యాణ్ ఆశిస్తున్న స్థానాల జాబితాను త్వరలో ఖరారు చేసి అందిస్తామని జనసేన నేతలు చెప్పినశీదున తాజా భేటీలో ఆ జాబితా చంద్రబాబుకు అందించి ఉండవచ్చని నేతలు భావిస్తున్నారు. అయితే రిజర్వేషన్లు ఇంకా ఖరారు కానందున తుది సీట్ల కేటాయింపుపై నిర్ణయం వాటి ప్రక్రియ పూర్తయ్యాకే తీసుకునే అవకాశం ఉంది. పవన్‌కల్యాణ్‌తో భేటీ అనంతరం చంద్రబాబు టీడీపీ సమన్వయ కమిటీ నేతలు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఇతర నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో జరిగిన సమావేశాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల మధ్య జరిగిన చర్చల సారాంశాన్ని నేతలు చంద్రబాబుకు వివరించారు. మున్సిపల్ సీట్ల పంపకంపైనా మూడు పార్టీల మధ్య భిన్నమైన ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్లు సమాచారం. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు 50 శాతం కార్పొరేటర్ స్థానాలు ఇవ్వాలన్నది జనసేన ప్రతిపాదనగా నేతలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సమన్వయంతో పనిచేస్తే స్థానిక పాలనలో సమన్వయం మరింత సులభమవుతుందన్నది జనసేన వాదనగా వివరించారు. బీజేపీ ఆలోచన మరోలా ఉందని నేతలు వివరించినట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే ఉన్నచోట ఆ పార్టీకి నాయకత్వం ఇప్పటికే ఉన్నందున అలాంటి చోట కాకుండా ఇతర ప్రాంతాల్లో చైర్మన్, కార్పొరేటర్ స్థానాలు కేటాయిస్తే స్థానికంగా పార్టీ నాయకత్వాన్ని విస్తరించుకునే అవకాశం ఉంటుందన్నది బీజేపీ ప్రతిపాదనగా వివరించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకం కేవలం లెక్కల వ్యవహారం కాకుండా మూడు పార్టీల భవిష్యత్ స్థానిక రాజకీయ విస్తరణకు సంబంధించిన అంశంగానూ మారింది.

ఇవాళ, రేపు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించుకునేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకం, పోటీ చేసే స్థానాలపై తుది నిర్ణయం తీసుకునేలా కసరత్తు సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో గత సార్వత్రిక ఎన్నికల కంటే మెరుగైన ఓట్ల శాతం సాధించేలా పని చేయాలని చంద్రబాబు కూటమి నేతలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని అంతర్గత విభేదాలకు తావులేకుండా అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేలా పని చేయాలని స్పష్టం చేశారు. మొత్తంగా బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు పరిణామాలు, మూడు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు, క్షేత్రస్థాయి సమన్వయం వంటి మూడు అంశాల చుట్టూనే కూటమి స్థానిక ఎన్నికల వ్యూహం తిరుగుతోంది.

ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

-మొదటిపేజీ తరువాయి

మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంతం నుంచి కోటప్పకొండ వరకు అన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కెనోపీ వాక్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గిరిజనుల జీవన విధానంలో మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు. "ప్రకృతి మనకు ఇచ్చిన అటవీ సంపదను కాపాడుకోవాలి. రాష్ట్రంలో 25 నగర వనాలు ఇప్పటి వరకూ ఏర్పాటు చేశాం. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాం. 6 నగర వనాలను రూ.13 కోట్లతో అభివృద్ధి చేశాం" ప్రజలను ప్రకృతికి మరింత చేరువ చేయడంతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో నగరవనాలు కీలకంగా నిలుస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరవనాల్లో వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, జిమ్ పరికరాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతికి దగ్గరయితే ఆరోగ్యం కూడా దగ్గరవుతుందన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ గురించి వివరించారు. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు.

పుస్తకాలు ఆవిష్కరణ: అటవీశాఖ రూపొందించిన 'వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్', 'ట్రీ ట్రాన్స్‌లోకేషన్ మాన్యువల్' పుస్తకాలను పవన్ ఆవిష్కరించారు. అటవీ, పర్యావరణ శాఖకు వచ్చిన స్వచ్ఛ అవార్డులను అధికారులు పవన్?కు అందజేశారు. ఏపీ అటవీ అభివృద్ధి సంస్థకు 'ఈకోలిప్టస్ పల్ప్‌వుడ్ ప్లాంటేషన్' విభాగంలో లభించిన ప్రమాణ్ సర్టిఫికెట్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు అందుకున్నారు. ప్రకృతిని భావితరాలకు బహుమతిగా అందించేందుకు ప్రజలు కూడా తమవంతు సహకరించాలని పవన్ కోరారు.

ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు

-మొదటిపేజీ తరువాయి

మేళాను విజయవంతం చేయాలని ఆదేశించారు. సెర్ప్, మెప్మా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి కోరుకునే మహిళలు ఫ్రాంచైజీలు ప్రారంభించినా ప్రోత్సహించాలని చెప్పారు. సంపద సృష్టికి ఉన్న అవకాశాలను గుర్తించి వ్యాపారాలుగా మలిచేలా మహిళలకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సరస్ మేళాకు దేశం నలుమూలల నుంచి వచ్చే స్వయం సహాయక సంఘాలు 600 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 15న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇదే రోజు నుంచి సిగ్నేచర్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా ఎంపీలనుఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని సీఎం ఆదేశించారు. మహిళా సాధికారతకు వేదికగా సరస్ మేళాను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

మహిళలకు 4,800 కోట్ల రుణాలు

ఐదు లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఐదు అంశాల ఆధారంగా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరులు, శిక్షణ, నాణ్యత ప్రమాణాలతో పాటు వ్యాపార అవకాశాల గుర్తింపుపై దృష్టి పెట్టామన్నారు. మహిళలకు 68,585 కోట్ల రుణాలతో ఆర్థిక మద్దతు అందించే ప్రణాళికను అధికారులు వివరించారు. కెపాసిటీ బిల్డింగ్, వ్యాపార నిర్వహణపై ప్రముఖ సంస్థలతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. 60కి పైగా సంస్థల భాగస్వామ్యంతో సమగ్ర పారిశ్రామిక ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే విజయవంతమైన మహిళా వ్యాపారులను కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారికి మెంటర్లుగా అనుసంధానం చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఔత్సాహిక మహిళలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఐఐఎం విశాఖపట్నం, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి సంస్థల సహకారంతో మెంటార్‌షిప్, మార్కెట్, రుణాలు, వనరులు, వ్యాపార నైపుణ్యాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ లింకేజీలోనూ స్వయం సహాయక సంఘాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే కోటి కుటుంబాలకు పైగా ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. వ్యాపారంలో విజయం సాధించిన మహిళలకు గుర్తింపు వచ్చేలా ప్రోత్సాహం కల్పించాలని సూచించారు. అందించినట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ లింకేజీలోనూ స్వయం సహాయక సంఘాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే కోటి కుటుంబాలకు పైగా ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. వ్యాపారంలో విజయం సాధించిన మహిళలకు గుర్తింపు వచ్చేలా ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.

కమల్ అమృత్ వాణి-278



పఠనం మననం చైవ జ్ఞానస్య ద్వే హి సాధనే।
పరితస్వార్థచింతేన జ్ఞానం జీవతి మానవే॥

తాత్పర్యం. పుస్తకం చదవడం మాత్రమే జ్ఞానానికి పూర్తి రూపం కాదు. చదివిన విషయాన్ని మననం చేయడం కూడా అవసరం. చదివిన చదువు మన ఆలోచనగా మారి నప్పుడు అది మన జీవితంలో ఉపయోగపడే జ్ఞానమవుతుంది.విషయాన్ని అర్థం చేసుకుని,దాని ప్రయోజనాన్ని ఆచరణలో పరిశీలించాలి.చదువు మనకు సమాచారాన్ని ఇస్తే, మననం ఆ సమాచారానికి అర్థాన్ని ఇస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

సేవా సంకల్ప్ అభియాన్ -- మెడికల్ క్యాంప్

-ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు
-టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి
వేముల కదిలించే వార్త అక్టోబర్ 6

ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల నిస్వార్థ ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వేములలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ప్రజల



ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు



మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బసవతారకం క్యాన్సర్ మెడికల్ క్యాంప్ ప్రారంభం

-మెడికల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి
సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 6

సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ ఉ మెడికల్ క్యాంప్‌ను మంగళవారం మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి తో పాటు వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి గారు, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి , సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పుప్పాల శ్రీధర్ రెడ్డి క్యాంప్‌ను సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందితో బీటెక్ రవి మాట్లాడి



క్యాంప్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. క్యాంప్‌కు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంప్‌ను సింహాద్రిపురం పరిసర ప్రాంతాల ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని బీటెక్ రవి కోరారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయ స్వామికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6



పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్ధు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళవారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు రాగిపిండి పుల్లారెడ్డికి ఘన నివాళి

వేముల కదిలించే వార్త అక్టోబర్ 6



వేల్పుల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు రాగిపిండి పుల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి వేల్పుల గ్రామానికి వెళ్లి పుల్లారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొ

రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడు

-లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ హరినాథ్ రెడ్డి, రామాంజనేయులు.

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ అక్టోబర్ 6



రాయచోటి స్థానిక శశికర్ హాస్పిటల్ నందు ఇబ్బంది పడుతున్న వ్యక్తికి రక్తదానం చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వి రామాంజనేయులు ద్వారా రక్తదానం చేయడం జరిగిందని అధ్యక్షులు ఎస్ ఆంజనేయ రెడ్డి తెలియజేశారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం ప్రతి ఒక్కరు చేయాలని ఆరోగ్యకరంగా ఉన్న వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని తెలియజేశారు అనంతరం దాత వి రామాంజనేయులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారు చేయుచున్న సేవా కార్యక్రమాలను చూసి నేను కూడా సేవా కార్యక్రమాలకు ఆకర్షణలు ఈ కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు అనంతరం మాజీ అధ్యక్షులు లయన్ పి శివారెడ్డి మరియు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ రాయచోటి వారు రాయచోటిలో ఏ ఇబ్బంది ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్ మనోహర్ రాజు దీవ బ్లడ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లైన్స్ సభ్యులు పాల్గొన్నారు

రాయచోటి మున్సిపాలిటీ లోని 4వ, 6వ వార్డులలో వైఎస్సార్‌సీపీలో పదవులు పొందిన వారికి గుర్తింపు కార్డుల పంపిణీచేసిన శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 6

రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 6వ వార్డులలో వైఎస్సార్‌సీపీలో వివిధ హోదాల్లో పదవులు పొందిన వారికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పార్టీలో పదవి కేవలం హోదా కాదని.. పార్టీ పట్ల అప్పగించిన బాధ్యతకు గుర్తింపని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రౌనక్, సీనియర్ నాయకులు జాకీర్, సాదక్ అలీ, మైనారిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నవాజ్ క్రిష్, అంజాద్, ఇర్షాద్, అబ్రార్, మహమ్మద్, ఉసామా, సర్ఫరాజ్, సమీఉల్లా, ఇనాయత్, మాక్బూల్, జంబీర్, నాసీర్, ఫయాజ్, సమీవుల్లా, ఖదీర్, అన్వర్, ఇబ్రహీం, ఇర్షాద్ అలీ, బాబ్జాన్, ఇక్బాల్, హాయాత్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న పేదలకు భరోసా సీఎం సహాయ నిధి

-70 మంది లబ్ధిదారులకు రూ.45.38 లక్షల సీఎంఆర్ఎఫ్
-చెక్కులు పంపిణీ చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6

పేద ప్రజలకు వైద్య అత్యవసర పరిస్థితులు, అనుకోని ఆర్థిక ఇబ్బందులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. 70 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.45.38 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పులివెందుల పట్టణం లోని వారి ఇంటి నందు లబ్ధిదారులకు వంపిణీ చేశారు. ఈ సందర్భంగా



శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా



ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని సీఎం సహాయ నిధి మరింత బలపరుస్తోందన్నారుఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తమ క్లిష్ట పరిస్థితుల్లో అందిన ఈ ఆర్థిక సహాయం కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

అకాల వర్షం అరటిపంట నేలమట్టం

-పంట నష్టాన్ని పట్టిసీలించిన హార్టికల్చర్ అధికారిని
లింగాల కదిలించే వార్త అక్టోబర్ 6

లింగాల మండల పరిధిలోని ఇంటేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి వీచిన గాలి, కురిసిన అకాల వర్షానికి100 ఎకరాల అరటి పంట నేలకొరిగిన పరిస్థితులను హార్టికల్చర్ అధికారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలినో ప్రభావంతో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి ఎద్దడితో పంటలను రక్షించుకొనుటకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో సోమవారం వీచిన గాలులు, అకాల వర్షంతో అరటి పంట నేలమట్టమవడంతో చేతికొచ్చిన పంట కళ్ళఎదుటే నేలమట్టమవడంతో తాము ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయలు అప్పులు చేసి అరటిపట సాగు చేసామని ఇలా భారీ నష్టం వాటిల్లిందని



రైతులు ఆందోళన చెందుతున్నారు. తమకు ప్రభుత్వం సహాయం చేయాలని లేదంటే ఆత్మహత్య శరణమని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పలువురు రైతాంగ సోదరుల విన్నపాన్ని పరిగణలోనికి తీసుకొని పులివెందుల డివిజన్ హార్టికల్చర్



అధికారిని మంగళవారం వంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట వరిస్థితులను ప్రభుత్వానికి నివేదిక అందించి ఆదుకునే ప్రయత్నం చేస్తామని ఆమె పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

-పలు వార్డుల్లో పర్యటించిన వైఎస్ మనోహర్ రెడ్డి
పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 6:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి విస్తృతంగా పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం భాకరాపురం, రెడ్డమ్మ వీధి, శ్రీరామ హాల్ రోడ్, ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి, ప్రజల వినతుల మేరకు ఆయా ప్రాంతాల్లో యూజీడీ, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల సమన్వయంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి



చేస్తామని వైఎస్ మనోహర్ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి



కిషోర్, సీనియర్ నాయకులు కోడి రమణ, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, నాయకులు వెంగళ్ రాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపితే జరిమానాలే

-ముమ్మరంగా వాహనాలు తనిఖీ
-పులివెందుల అర్బన్ ఎస్ఐ సుభాహాన్
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6

పులివెందుల పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులలో టు వీలర్ ఫోర్ వీలర్స్ రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపితే జరిమానాలు తప్పనిసరి అని పులివెందుల అర్బన్ ఎస్ఐ సుభాహాన్ మంగళవారం ముమ్మరంగా పులివెందుల పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులలో తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తూ రికార్డులు పరిశీలించారు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్లపై అడ్డంగా లేదా నిషిద్ధ ప్రాంతాల్లో వాహనాలు నిలిపితే మోటారు వాహనాల చట్టం ప్రకారం రూ. 500 నుండి రూ. 2,000 వరకు జరిమానాతో టోయింగ్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని, రోడ్లకు అడ్డంగా, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా పార్క్ చేస్తే జరిమానా తప్పనిసరిగా విధించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి టు వీలర్ దారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఫోర్ వీలర్ దారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని , పులివెందుల పట్టణ ప్రజలకు సూచనలు సలహాలు తెలియజేస్తూ రికార్డులు లేని వాహనాలకు జరిమానాలను వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు,గర్భవతులు,చిన్నపిల్లల అభివృద్ధి

-అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో బిజెపి నేత డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 6

సేవా సంకల్ప్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలింతలు గర్భవతులు చిన్నపిల్లల అభివృద్ధి చేపట్టడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని రాయచోటి నియోజకవర్గం బిజెపి నేత డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు పేర్కొన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76 వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు చేపడుతున్న సేవా సంకల్ప అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు జరుగుతున్న అంగనవాడి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే మంగళవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ లో గల ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో ఐసిడిఎస్ సిడిపిఓ సుగుణ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సెంటర్స్ కు బలవర్ధకమైన ఆహారాన్ని అందజేయడం ద్వారా చిన్న పిల్లలు,గర్భవతులు,బాలింతలకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకుంటారని తెలియజేశారు.అంగనవాడి సెంటర్స్ నందు ఉత్తమ సేవలందించినందుకు గాను అంగనవాడి టీచర్లను ఘనంగా సన్మానించడంతో పాటు గర్భవతులకు సీమంతం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గాజుల ఖాదరుబాషా,మహబూబ్ అలీ ఖాన్ భారతీయ జనతా పార్టీ నాయకులు రేపన శివప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ విద్యాధరి,కోఆర్డినేటర్ ఎన్.రామయ్య,ఎస్.వనజ,వట్టణ



అధ్యక్షుడు,జయచంద్రనాయుడు,మల్లికార్జున అంగనవాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు

ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఈఓ, హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

-ఏ ఐ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 06

విద్యార్థినితో అనుచితంగా వ్యవహరించారన్న ఆరోపణలపై విచారణ అనంతరం బయాలజీ ఉపాధ్యాయుడు జి. వెంకటేశ్వర్లును జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం సస్పెండ్ చేసిన నేపథ్యంలో, ఆయనకు మద్దతుగా వ్యవహరించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఈఓ-1 పిల్లి నాగరాజు, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ సుబ్రహ్మణ్యంపై కూడా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ విచారణ ప్రారంభమైనప్పటి నుంచి ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లును రక్షించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. విచారణకు హాజరుకాకుండా ఆయనను సెలవుపై పంపించడం, మండల విద్యాశాఖ అధికారి హోదాలో ఉన్నప్పటికీ ఆదివారం సెలవు రోజున విద్యార్థిని తల్లి ఇంటికి వెళ్లి ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలకు ఎంఈఓ నాగరాజు పాల్పడ్డారని ఆరోపించారు.అలాగే విచారణను తప్పుదోవ పట్టించేలా ఉపాధ్యాయుడితో హెచ్ఎం చేతులు కలిపారని, ఆర్థిక వ్యవహారాలు నడిపారన్న ఆరోపణలు ఉన్నాయని లవకుమార్ పేర్కొన్నారు. వారిరువురి ఫోన్ పే లు పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు .అంతేగాక విద్యార్థిని తల్లి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ హెచ్ఎం పట్టించుకోలేదని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మద్యం సేవించి పాఠశాలకు వచ్చారన్న ఆరోపణలు, విద్యార్థినికి సందేశాలు, ఫోన్ కాల్స్ చేశారన్న ఆరోపణలు వెలువడినప్పటికీ అధికారులు సరైన సమయంలో చర్యలు తీసుకోకపోవడం వారి పనితీరుపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఎంఈఓ, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు



తుమ్మల లవకుమార్ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, అరవింద్, నరసింహులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో అక్రమ వసూళ్లు

-రైతులు, చిరు వ్యాపారులపై అదనపు భారం.. చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్

వేంపల్లె అక్టోబరు 6 (కదిలించే వార్త):

వేంపల్లె వైఎస్సార్ రైతు బజార్‌లో రైతులు, చిరు వ్యాపారుల నుంచి అధిక మొత్తంలో గేటు రుసుములు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై క్షేత్రస్థాయి విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వేంపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో డివ్యూటీ ఎంపీడీవో, ఈవోలను కలిసి వినతిపత్రం సమర్పించారు.పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లె మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధ్రువకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేసిందన్నారు. అయితే వేంపల్లె రైతు బజార్‌లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని ఆరోపించారు. ఇటీవల మాజీ ఎంపీ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి రైతు బజార్‌ను సందర్శించి రైతులు, వినియోగదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు.రైతులు తాము పండించిన పంటలను తెల్లవారుజామునే ఆటోలు, ఇతర వాహనాల్లో రైతు బజార్‌కు తీసుకువస్తున్నారని, ఇందుకోసం రవాణా ఖర్చులతో పాటు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదుల ప్రకారం ఒక్కో మూటకు రూ.40, ఒక్కో టమోటా బాక్సుకు రూ.20 చొప్పున గేటు రుసుము వసూలు చేస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా రైతుల పేరుతో సరుకులు విక్రయిస్తున్న చిరు వ్యాపారుల నుంచి చిన్న గదికి నెలకు రూ.3,000, గది ముందున్న స్థలానికి రోజుకు రూ.300 చొప్పున వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ అదనపు భారం చివరకు వినియోగదారులపై పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.రైతు బజార్‌లో వసూళ్లపై అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. రైతులపై గేటు రుసుముల భారాన్ని, చిరు వ్యాపారులపై అదనపు వసూళ్లను, వినియోగదారులపై ధరల భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ వేంపల్లె మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, వేముల మండల అధ్యక్షుడు వెంకటేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పసువులేటి బద్రీనాథ్, బీసీ సెల్ జిల్లా నాయకుడు ఉత్తన్న, నాయకులు అమర్, రాఘవయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ మదినాపురం ప్రజలకు తప్పని రోడ్డు కష్టాలు

-గుంతలమయమైన ప్రధాన రహదారితో అవస్థలు.. పట్టించుకోని అధికారులపై గ్రామస్థుల ఆవేదన

వేంపల్లె, అక్టోబరు 6 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలోని వైఎస్ మదినాపురం కాలనీవాసులకు రోడ్డు కష్టాలు తప్పడం లేదు. కాలనీలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 200 కుటుంబాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తెలిపారు.గతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం ప్రధాన రహదారిని తవ్వారు. అయితే సంబంధిత పనులు పూర్తికాకపోవడంతో రోడ్డు అధ్వానంగా మారిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రస్తుతం రహదారి మొత్తం గుంతలమయంగా ఉండటంతో పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ వ్యాన్లు, అత్యవసర సమయాల్లో వెళ్లే ఆటోలు కూడా సక్రమంగా తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు.ఈ సమస్యపై గత మూడు సంవత్సరాలుగా అప్పటి ఎంపీటీసీ సభ్యుడు రహంతుల్లా ఖాన్ సర్వసభ్య సమావేశాల్లో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆయన పేర్కొన్నారు.వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారిపై నడిచే వారు జారిపడి కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని రహంతుల్లా ఖాన్ తెలిపారు. కొంతమంది గాయపడటంతో పాటు కాళ్లు, చేతులకు దెబ్బలు తగిలిన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారిని పూర్తి స్థాయిలో నిర్మించాలని ఆయన కోరారు.ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో రహదారి పరిస్థితిని పరిశీలించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.ఈ

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు రహంతుల్లా ఖాన్, మాజీ వార్డు సభ్యుడు బాబావల్లి, వైఎస్ మదినాపురం కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంకల్ప అభియాన్ 2026 కార్యక్రమం

-వైద్య అధికారి గవాస్కర్ రెడ్డి

తొండూరు కదిలించే వార్త అక్టోబర్ 6

తొండూరు మండల పరిధిలోని తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడాక్టర్ గవాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం రోగులకు, మరియు గర్భవతులకు అన్ని రకాల సేవలను, అవసరమైన రక్త పరీక్షలు, నిర్వహించి కాన్సర్. రక్తాహీనత , బి. పి. షుగర్ నివారణ మార్గాలు, అలాగే లెప్రసీ గురించీ అవగాహన కల్గించడం జరిగింది . టీకాల కార్యక్రమము నిర్వహించి అంగన్వాడీ కార్యకర్తలు పోషణ మాసం లో భాగంగా ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించి అవసరమైన మెడిసిన్ ద్వారా సేవలు అందించారు. డాక్టర్ మాట్లాడుతూ కాలనుగుణ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జబ్బు చేస్తే వెంటనే ఆసుపత్రుల యందు చూపించుకోవాలని అజాగ్రత్తగ ఉండరాదని తెలిపారు. ఈ కార్యక్రంలో డాక్టర్ సహీదా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, పర్యవేక్షకురాలు షీభా, మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




నిత్యావసర ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

-మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు ప్రజల పాలిట రాహుకేతువులుగా మారాయి

-స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబరు 6 (కదిలించే వార్త):

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ప్రజల పాలిట రాహుకేతువులుగా మారాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. మంగళవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటడం లేదన్న చందంగా ఉందని తులసిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పెద్దల ప్రసంగాలు, హామీలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. మోడీ అరచేతిలో వైకుంఠం చూపిస్తుంటే.. చంద్రబాబు అరచేతిలో కైలాసం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రస్తుత ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా పదేపదే 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణ భారత్ సాధిస్తామని ప్రధాని మోడీ చెబుతుండగా, స్వర్ణాంధ్ర, వికసితాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, సంతోష ఆంధ్ర, రైజింగ్ రాయలసీమ వంటి లక్ష్యాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు.బియ్యం, పప్పు దినుసులు, వంట నూనెలు, కాయగూరలు, ఆకుకూరలు, మిర్చి, ఉల్లి, చక్కెర తదితర నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తులసిరెడ్డి అన్నారు. పెరుగుతున్న ధరలతో గృహిణులు వంట చేయాలంటేనే ఆందోళన చెందుతున్నారని, మార్కెట్‌కు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.గతంలో జేబులో డబ్బులు పెట్టుకుని మార్కెట్‌కు వెళ్లి సంచినిండా సరుకులు తెచ్చుకునేవారని, ప్రస్తుతం సంచిలో డబ్బులు పెట్టుకుని మార్కెట్‌కు వెళ్లి జేబులో పట్టేంత సరుకులు మాత్రమే తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. నిత్యావసర ధరల పెరుగుదలతో కుటుంబ బడ్జెట్లు తలకిందులవుతున్నాయని, సామాన్యుల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం విఫలమయ్యాయని తులసిరెడ్డి ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లె మండల అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వేమయ్య, బద్రి, రాఘవయ్య, చిన్నకోట్ల నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



కొత్త నీటి మోటారు ఏర్పాటు

-సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తాం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తామని పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ పేర్కొన్నారు. పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని పెద్దరంగాపురం గ్రామం నందు నీటి సరఫరా చేయు మోటర్ చెడిపోయి నీటి సరఫరాకు అంతరాయ పరిస్థితులను అర్థం చేసుకుని త్వరితగతిన మున్సిపల్ కమిషనర్ తనూజ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది చెడిపోయిన మోటర్ స్థానంలో కొత్త మోటరు ను ఏర్పాటు చేసి సదరు సమస్యను పరిష్కరింపచేశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ప్రతిస్పందించిన మున్సిపల్ సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

అత్యంత ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 06:



సింహాద్రిపురం ఐదో నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సింహాద్రిపురం పరిధిలోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు హాజరయ్యారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు తిరుపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు.గర్భిణులు, బాలింతలు,6 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న అనుబంధ పోషకాహారం వివరాలు,దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని, రక్తహీనత నివారణకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ?ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు,గ్రామ మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థకు మెరుగులు

-ఆధునికతతో కూడిన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6

పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగళ్ళ ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ను మరింత మెరుగుపరిచే చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమాలలో భాగంగా పులివెందుల పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినం చేస్తూ వాహనదారుల సౌలభ్యం కోసం ఆధునికతతో కూడిన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసే చర్యలు ప్రారంభమయ్యాయని, రానున్న కాలంలో అన్ని ప్రధాన కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసి అటు ట్రాఫిక్ వ్యవస్థను ఇటు రక్షణ వ్యవస్థను సమన్వయం చేసే చర్యల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రానున్న కాలంలో పులివెందులకు సమీపంలో నిర్మితమవుతున్న గ్రీన్ ఫీల్డ్ మరియు బ్రౌన్ ఫీల్డ్ రహదారులు పూర్తిగా అందుబాటులోకి వస్తే పులివెందులలో ట్రాఫిక్ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

జె.ఎన్.టి.యు కళాశాలలో

-జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు





కదిలించే వార్త అక్టోబర్ 6

పులివెందుల జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కళాశాల (JNTUACEP) లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (EEE) విభాగంలో మంగళవారం జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు (నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోజియం) "ఫేజర్ 2026" (PHASOR 2026) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. విష్ణు వర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ. ఇలాంటి సాంకేతిక సదస్సుల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, నిర్వహణ నైపుణ్యాలు, భావవ్యక్తీకరణ మరియు సమన్వయ నైపుణ్యాలు బలోపేతమవుతాయని వివరించారు. అంతేకాకుండా వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ విభాగంలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథులుగా కె.ఎల్.యు విశ్వవిద్యాలయ పరిశోధన ఉ అభివృద్ధి (R&D) డీన్ ప్రొఫెసర్ పి. శ్రీనివాస వర్మ, అలాగే శిక్షణ ఉ ఉద్యోగాల విభాగం (ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్) అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్. భాను ప్రకాష్ హాజరై, "పునరుత్పాదక ఇంధన వనరుల గ్రిడ్ అనుసంధానం" (Grid Integration of Renewable Energy Resources) అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ, ఈ.ఈ.ఈ విభాగాధిపతి మరియు కన్వీనర్ డాక్టర్ జె. శ్రీనివాసులు, కో-కన్వీనర్ డాక్టర్ ఎస్. హుస్సేన్ వలి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అదుపుతప్పి బోల్తాపడ్డ కారు- వ్యక్తి సురక్షితం



పులివెందుల కదిలించే వార్త అకోబర్ 06:

పులివెందులకు చెందిన గొర్ల మహేంద్ర యాదవ్ రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మహేంద్ర యాదవ్ వ్యక్తిగత పని నిమిత్తం పులివెందుల నుంచి వేముల మండలం కొండ్రెడ్డిపల్లెకు కారులో బయలుదేరారు. మార్గమధ్యంలోని ఉలిమెళ్ల కాలువ వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా రోడ్డుపైకి కుక్క అడ్డుగా వచ్చింది.దానిని తప్పించబోయే క్రమంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది.?ప్రమాద సమయంలో వాహనం తక్కువ వేగంతో ఉండటంతో ఎయిర్‌బ్యాగ్‌లు,ఇతర రక్షణలతో మహేంద్ర యాదవ్‌కు ఎలాంటి గాయాలు కాకుండా క్షేమంగా బయటపడ్డారు. పెద్ద ప్రమాదం తప్పడంతో స్థానికులు,కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే అక్కడికి చేరుకుని ఆయనను బయటకు తీసుకొచ్చారు.ఈ ఘటనతో ఉలిమెళ్ల కాలువ సమీపంలో కాసేపు కలకలం రేగింది.

బస్సులో పరిచయం.. ప్రేమ పేరుతో మోసం

-రూ.20 లక్షల వరకు నగదు, బంగారం తీసుకున్నాడని ఆరోపణ

-కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని తిరుపతి ఆర్ఎంకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశం

-ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం

కదిలించే వార్త అక్టోబర్ 6



తిరువతి జిల్లా చంద్రగిరి మండలం కొంగరవారిపల్లెకు చెందిన ఎం. బేబీ శాలిని తనకు ఎదురైన సమస్యను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తనకు జరిగిన పరిణామాలను వివరించి, న్యాయం చేయాలని కోరారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తాను చంద్రగిరి నుంచి తిరుపతికి ప్రతిరోజూ బస్సులో ప్రయాణించే క్రమంలో ఆర్టీసీ కండక్టర్ వి. సుబ్రహ్మణ్యంతో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఆ పరిచయాన్ని క్రమంగా పెంచుకున్న సుబ్రహ్మణ్యం తనను ప్రేమిస్తున్నానని నమ్మించి, తనను మోసం చేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో తనపై నమ్మకం కలిగించిన అనంతరం వివిధ దశల్లో తన నుంచి సుమారు రూ.20 లక్షల వరకు నగదును తీసుకున్నాడని ఆరోపించారు. ఫోన్‌పే ద్వారా పలుమార్లు నగదు బదిలీ చేయించుకున్నాడని, తనతో బంగారం కూడా కొనిపించుకున్నాడని తెలిపారు. తన వద్ద నుంచి తీసుకున్న నగదు, బంగారం తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశాడని వాపోయారు. అదేవిధంగా, తనను ప్రేమిస్తున్నానని చెబుతూ తన వెంటపడి, తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపించారు. ఈ పరిణామాలతో తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, తనకు న్యాయం చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరారు. తన వద్ద ఉన్న ఫోన్‌పే లావాదేవీల వివరాలు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, బంగారం కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, ఇతర ఆధారాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి ఆర్ఎంకు మంత్రి వీడియో కాల్ బాధితురాలు తన సమస్యను వివరించిన వెంటనే మంత్రి మండివల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తిరుపతి ఆర్టీసీ ఆర్ఎం (రీజినల్ మేనేజర్)కు వీడియో కాల్ చేసి సమస్యను వివరించారు. బాధితురాలు చేసిన ఆరోపణలపై తెరలు చేపట్టారు.

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

-దసరా సందర్భంగా అమ్మవారికి





పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

కదిలించే వార్త అక్టోబర్ 6

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత కనకదుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళ వారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవాదాయ శాఖ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికి, అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దసరా సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు మంత్రివర్యులు వారికి వేద ఆశీర్వచనం అందజేయగా, అధికారులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు

వీరయోధుడు వడ్డెర ఓబన్నకు ఘన నివాళి

-బ్రిటిష్ పాలకులను ఎదిరించిన ధీరుడు.. వడ్డెర సమాజానికి స్ఫూర్తి ప్రదాత






వేంపల్లె అక్టోబరు 6 (కదిలించే వార్త):

స్వాతంత్ర్య పోరాట చరిత్రలో తన ధైర్యసాహసాలతో ప్రత్యేక ముద్ర వేసుకున్న వీరయోధుడు వడ్డెర ఓబన్నను వడ్డెర కులబంధువులు ఘనంగా స్మరించుకున్నారు. ఓబన్న వర్ధంతిని పురస్కరించుకుని వేంపల్లె పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సైన్యాధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఓబన్న బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన ధీరుడని కార్యక్రమంలో పాల్గొన్న వారు కొనియాడారు. స్వాభిమానాన్ని కాపాడుకునేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి వీరమరణం పొందిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ధైర్యం.. తెగువ.. దేశభక్తి.. త్యాగం వంటి విలువలకు ఓబన్న ప్రతిరూపంగా నిలిచారని వడ్డెర కులబంధువులు తెలిపారు. ఆయన పోరాట చరిత్రను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకుండా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఓబన్న జీవిత చరిత్రను తెలుసుకుని దేశభక్తి, ఆత్మగౌరవం, ధైర్యసాహసాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.పార్టీలకు అతీతంగా వడ్డెర సమాజానికి చెందినవారంతా ఒకే వేదికపైకి వచ్చి ఓబన్నకు నివాళులర్పించడం విశేషంగా నిలిచింది. తమ సమాజానికి ఓబన్న ఆదర్శప్రాయుడని, ఆయన త్యాగాలను ప్రతి ఏటా స్మరించుకోవడం ద్వారా వీరుడి పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చేరవేస్తున్నామని వారు తెలిపారు.వడ్డెర రాజుల ఆరాధ్య దైవంగా భావించే ఓబన్న త్యాగాలను, వీరత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి యువతలో చైతన్యాన్ని నింపేలా కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో రాచవీటి పవన్‌కుమార్, డాక్టర్ యోగీశ్వర్, గంగరాజు, బాలాజీ, సుధాకర్, బ్రహ్మయ్య, సంటెన్న, మల్లికార్జున, కులయప్ప, తేజ, శివ తదితర వడ్డెర కులబంధువులు పాల్గొన్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అవగాహన

-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6



పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు మంగళవారం పులివెందుల అర్బన్ సి.ఐ. పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికలు, సైబర్ భద్రత, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బండపల్లిలో ముత్యాలమ్మ దేవస్థానం నిర్మాణ స్థలంపై చర్చ







-గ్రామ ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం

- సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన బీసీవీ శివరామకృష్ణ

కదిలించే వార్త పెనుగొండ అక్టోబర్ 6

పెనుగొండ: మండలంలోని బండపల్లి గ్రామంలో ముత్యాలమ్మ దేవస్థానం నిర్మాణ స్థలానికి సంబంధించి గ్రామస్థుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానాన్ని గ్రామ పెద్దలు సూచించిన ప్రదేశంలో నిర్మించాలని కొందరు కోరుతుండగా, మరికొందరు మరో ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో దేవస్థానం నిర్మాణ స్థలంపై గ్రామంలో చర్చ కొనసాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న బహుజన చైతన్య వేదిక (బీసీవీ) వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ గ్రామ ప్రజల సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు. గ్రామ ప్రజల విశ్వాసాలు, భావోద్వేగాలను గౌరవిస్తూ అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముత్యాలమ్మ దేవస్థానం నిర్మాణ స్థలానికి సంబంధించిన సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. దేవస్థానం నిర్మాణం విషయంలో ఎవరి మధ్యా విభేదాలు లేకుండా, గ్రామ ప్రజలందరి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముత్యాలమ్మ తల్లి దేవస్థానం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, ఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా అందరి సమక్షంలో చర్చించి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని బీసీవీ శివరామకృష్ణ తెలిపారు. ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నిర్మాణం విషయంలో గ్రామ ప్రజల ఆకాంక్ష నెరవేరేలా న్యాయబద్ధంగా, సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించేందుకు బీసీవీ శివరామకృష్ణ ముందుకు రావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక రాయలసీమ ఉపాధ్యక్షులు, కౌన్సిలర్ మారుతి ఈశ్వర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హనుమంతు, పెనుగొండ మండల అధ్యక్షులు శివ, బండపల్లి అంజినప్ప, గంగాధర్ మోతుకుపల్లి, నాగేంద్ర, చిన్న అంజన్నప్ప, అశోక్ బాబు, గ్రామ ప్రజలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డు అందుకున్న నాగేంద్రమ్మ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6



పులివెందుల పట్టణంలోని వైయస్ విఆర్ యం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంస్కృత అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్న నాగేంద్రమ్మ ఉత్తమ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డుకు ఎంపికై అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కడపలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో నాగేంద్రమ్మ విశేష కృషి చేస్తున్నారు. ఆమె ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, రక్తదాన, నేత్రదాన మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాలలో చురుకుగా పాల్గొంటూ సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థినులను సమాజ సమస్యల పట్ల చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ, సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించడం విశేషమని పలువురు పేర్కొన్నారు. నాగేంద్రమ్మ కి ఈ అవార్డు లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, మరియు విద్యా రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

వడ్డెర ఓబన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

-వడ్డెర ఓబన్నకు ఘన నివాళులు అర్పించిన మాజీ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 6



వీరత్వానికి ప్రతీక అని, త్యాగానికి ప్రతిరూపం వడ్డెర ఓబన్న అని,వడ్డెర ఓబన్న పోరాటం స్ఫూర్తి చిరస్మరణీయమ్మని స్వాతంత్ర ఉద్యమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సైన్యాధ్యక్షుడిగా పనిచేసిన వీర యోధుడు వడ్డెర ఓబన్న అందరికీ స్ఫూర్తి ప్రదాత అని మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందుల పట్టణంలోని ఉలిమెల్ల రోడ్డు లో మంగళవారం వడ్డెర సంఘ నాయకులతో కలిసి వడ్డెర ఓబన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వడ్డెర ఓబన్న చిత్రపటానికి ఆయనపూలమాలవేసి జోహార్ వీర వడ్డెర ఓబన్న అని, నినాదాలు చేస్తూనివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన మహనీయుడు వడ్డెర ఓమన్నా అన్నారు. బ్రిటిష్ పాలకుల చేతిలో వీరమరణం పొందిన వడ్డెర ఓబన్న వడ్డెర రాజుల ఆరాధ్య దైవమని, ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17 రోజులుగా చర్యలు శూన్యం.. విద్యాశాఖ తీరుపై ఆగ్రహం.

-పిడిఎస్యు, ఎస్ఐఎస్బి, పి ఎన్ యు ఆందోళన

కడప అక్టోబర్ 6 కదిలించే వార్త



పేద విద్యార్థులకు అందాల్సిన కోడిగుడ్లు, చిక్కీల సరఫరా, వంపిణీలో అక్రమాల ఆరోపణలపై 17 రోజులు గడిచినా చర్యలు తీసుకోకపోవడంపై పీడీఎస్యూ, ఏఐఎస్బీ, పీఎస్యూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య డీఈఓ సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేసి, పౌష్టికాహార పథకంపై ఉన్నతస్థాయి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాయచోటి ఆర్డీఓ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న, ఏఐఎస్బీ జాతీయ కన్వీనర్ జాల జయవర్ధన్, పీఎస్యూ రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు మాట్లాడుతూ కోడిగుడ్లు, చిక్కీల కొనుగోలు, సరఫరా, పంపిణీ రికార్డులతో పాటు ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు తేలితే నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విచారణకు ఆదేశించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సగిలి రాజేంద్ర ప్రసాద్, నాగరాజు, భద్ర, ఖలీల్ భాషా, కరీముల్లా, వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్, నరసింహ, రామచంద్ర, నాగార్జున, బాలరాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో--దేశ్ బచావో కార్యక్రమంలో ఇండియా కూటమి డిమాండ్



కడప, అక్టోబర్ 6: కదిలించే వార్త

సేవ్ డెమోక్రసీ వీక్‌లో భాగంగా కాంగ్రెస్, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమై కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై ఆందోళన వ్యక్తం చేశాయి.కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆదేశాల మేరకు జరిగిన సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు దేవర కృష్ణ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి, చట్టపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆప్ నాయకుడు డాక్టర్ శ్రీనివాసులు, సీపీఎం నాయకుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని, ఓటర్ల పేర్ల తొలగింపు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. హేతువాద నాయకుడు సి.ఆర్.వి. ప్రసాద్ ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించే ముందు నోటీసు ఇచ్చి వివరణకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రత్యేక సమగ్ర పునశ్చరణ (సర్)ను రద్దు చేసి, తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి నమోదు చేయాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిరాజుద్దీన్, హరిప్రసాద్, దాసరి శ్రీనివాసులు, పటాన్ రహమతుల్లా ఖాన్, చాన్ బాషా, పాల్ సుధాకర్, జాబీర్ అలీ, గున్నంపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

తాతయ్యగుంట శ్రీ గంగమ్మ దేవస్థానము నందు వైభవముగా నిర్వహించిన

-వరుణ హోమం, వరుణ జపం

తిరుపతి కదిలించే వార్త 6 అక్టోబర్

తిరుపతిలో శ్రీ గంగమ్మ తల్లి గుడిలో వరుణ్ హోమం. శ్రీయుత కమీషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలకు, రైతులకు మేలు కలగాలని ఆకాంక్షిస్తూ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎంపిక చేసిన దేవాలయాల్లో వరుణ హోమం, వరుణ జపం మరియు సహస్రఘటాభిషేకం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగముగా వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానము నందు ఈ రోజు అనగా మంగళవారము 14 మంది వేదవండితులతో వరుణ హోమం, వరుణ జపం నిర్వహించిన అనంతరము 108 కలశములతో అమ్మవారికి జలాభిషేకమును శాస్త్రోత్తముగా అత్యంత వైభవముగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో తిరుపతి శాసనసభ్యులు గౌరవనీయులు ఆరణి శ్రీనివాసులు, తిరువతి పట్టణ టిడిపి ఇన్చార్జ్ జీడీ శ్రీనివాసులు మరియు తిరువతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మరియు ఎండీజ చైర్మన్ బి. శ్రీధర్ వర్మ ముఖ్య అతిధులు మరియు ఈ పూజా కార్యక్రమములలో పాలకమండలి సభ్యులు, స్థానిక కూటమి నాయకులు మరియు భక్తులు విశేషముగా పాల్గొన్నారని ఆలయ చైర్మన్ శ్రీ నైనార్ మహేష్ యాదవ్ మరియు కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ రంగస్థలం రాయలసీమ చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి జనసేన తిరువతి అధ్యక్షుడు రాజారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

ఎన్నికల విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలి.

-సి డి.ఎం.ఏ. సంపత్ కుమార్.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 6 అక్టోబర్

తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. ఎన్నికల విధులపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు తదితర విషయాలను కమిషనర్ ఎం.జయకృష్ణ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 50 వార్డులను 66 వార్డులుగా పెంచుతూ విభజన చేశామని, 304 పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించడం జరిగింది. మొత్తం 290492 ఓటర్లు ఉండగా అందులో మహిళలు 1,47,171, పురుషులు 1,43,292, ఇతరులు 29 మంది ఉన్నారని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు ఆర్.ఓ లు, ఏఆర్ఓ లను నియమించామని తెలిపారు. అలాగే ఎస్.వి. ఆర్ట్స్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సి.డి.ఎం.ఏ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైనదని తెలిపారు. ఎవరెవరికి కేటాయించిన విధులను వారు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ చక్కగా పనిచేయాలని తెలిపారు. అందరూ నిష్పక్షపాతంగా విజయవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు మ్యాప్ సిద్ధం చేయాలని తెలిపారు. ఏ రోజుకారోజు మీ విధులను చక్కగా నిర్వహించాలని తెలిపారు. విధుల్లో ఎవరు పొరపాటు చేసినా శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకముందు ఎస్.వి.ఆర్ట్స్ కాలేజీ లోని స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, భరత్ కుమార్,



మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఎగ్జామినర్ రామచంద్ర రెడ్డి, ఇంచార్జి డిసిపీ మూర్తి, రవి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసీపీ పార్వతి ప్రియ, తదితరులు ఉన్నారు.

ప్రయాణికుల భద్రతే లక్ష్యం -- ఆటోలు, సుమోలు, జీపులపై పోలీసు--రవాణా శాఖల ప్రత్యేక తనిఖీలు

-18 వాహనాలు స్వాధీనం -- ప్రయాణికుల మాదిరిగా మారువేషాల్లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 6 అక్టోబర్

తిరుపతి జిల్లా బస్టాండ్ సమీపంలో శ్రీనివాసం తనిఖీలు నిర్వహించారు ఎస్పీ మరియు జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు, రాబోయే శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రత, సౌకర్యం మరియు సురక్షిత ప్రజా రవాణాను నిర్ధారించే లక్ష్యంతో పోలీసు మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈరోజు ఉదయం తిరువతి రైల్వే స్టేషన్ మరియు ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆటోరిక్షాలు, సుమోలు, జీపులపై తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్న వాహనాలను గుర్తించేందుకు పోలీసు సిబ్బంది ప్రయాణికుల మాదిరిగా మారువేషాల్లో వాహనాలను అద్దెకు మాట్లాడి, నిర్దేశిత గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఎంత చార్జీ వసూలు చేస్తున్నారో పరిశీలించారు. అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా 3 సుమోలు, 2 జీపులు, 13 ఆటోలు -- మొత్తం 18 వాహనాలను స్వాధీనం చేసుకుని, సుమారు రూ.1 లక్ష మేర జరిమానా విధించారు. తనిఖీల సందర్భంగా ముఖ్యంగా అధిక చార్జీల వసూలు, పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మరియు పర్మిట్ లేకుండా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలను గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని, ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేర్చడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు. తిరువతికి వచ్చే ప్రయాణికులను, ముఖ్యంగా శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులను గౌరవంగా చూడాలని, వారితో దురుసుగా ప్రవర్తించకూడదని డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతకు భంగం కలిగించే ఉల్లంఘనలను అరికట్టేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రయాణికులకు సురక్షితమైన మరియు



నమ్మకమైన రవాణా సేవలు అందించేందుకు పోలీసు మరియు రవాణా శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, మోహన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు భాస్కర్ నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అప్పలాయగుంటలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

-ప్రసన్న వెంకటేశ్వర స్వామి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 6 అక్టోబర్

వడమాల పేట మండలంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు వైభవంగా స్నపన తిరుమంజనం అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా, వైభవంగా ప్రారంభమయ్యాయి. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో వలు వైదిక కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, అర్చన నిర్వహించారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న



వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం

భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో స్వామివారికి, అమ్మవార్లకు విశేష అభిషేకం చేశారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాల అనంతరం 6.45 గంటల నుంచి పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల వైదిక మంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అక్టోబరు 07న పవిత్ర సమర్పణ, అక్టోబరు 08న పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఆలయ అర్చకులు సూర్యకుమార్ ఆచార్యులు, ఇతర సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి అండ-ఎమ్మెల్యే సత్యప్రభ

-27 మందికి రూ.14.24 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు,అక్టోబర్ 6 (కదిలించే వార్త) :

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.14,24,274 విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. తీవ్రమైన అనారోగ్యంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఊరట కల్పిస్తోందని సత్యప్రభ పేర్కొన్నారు. ఆపదలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు సీఎం సహాయనిధి అండేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులకు





సకాలంలో సహాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్, ఏలేశ్వరం మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, యిటంశెట్టి భాస్కరబాబు, అన్నవరం టీడీపీ నాయకులు బొమ్మిడి సత్తిబాబు, మెరవల నర్సయ్య, రాజాల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను, చింతలూరు టీడీపీ నాయకులు పొలినాటి భగవాన్, తూము కొండబాబు, పోలిశెట్టి శ్రీనివాస్, మదినే దొరబాబు, కోలా ధనబాబు, తటవర్తి సుబ్బారావు, జిగటావు సూరిబాబు, కొప్పుల బాబ్జి, బుర్రా వాసు, కేలంగి జన, కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు

వీరవరంలో కోటి రూపాయలతో కిలోమీటర్ సిమెంట్ రోడ్డు ప్రారంభం







-పాష్టికాహార స్టాల్ ను పరిశీలించి పిండి వంటలు రుచి చూసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కిర్లంపూడి - అక్టోబర్ 06 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో పల్లె వండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ. కోటి వ్యయంతో నిర్మించిన ఒక కిలోమీటర్ సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రత్యేక స్టాల్ ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించి పిండి వంటలను రుచి చూశారు.అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లె అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, పల్లె పండుగ 3.0 ద్వారా ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.వీరవరం గ్రామంలో ఎమ్మెల్యే చిన్ననాటి స్మృతులు నెమరు వేసుకున్నారు. ఒక బ్రిడ్జి, ఆర్టీసీబస్సు, ఏలేరు నుండి వ్యవసాయానికి సాగునీరు అందించే కాలువలు కావాలి అని అడగగా గ్రామం కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.తోట రవి , తోట గాంధీ , వీరం రెడ్డికాశీబాబు, చదరంచంటి బాబు, కొత్త కొండబాబు, ఎస్. వి. ఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం,పాలచర్ల నాగేంద్ర చౌదరి, గొల్లవల్లి సూరిబాబు, దాసరినీతారామకృష్ణ, నీలంశ్రీను, అనుకుల శ్రీకాంత్,తూముకుమార్, గుడాల.రాంబాబు,కుర్ల.చినబాబు, కుంచే తాతాజీ, పాఠం శెట్టి రవి,కళ్ల. వెంకటేష్, వంచాయతీరాజ్ డి ఇ ఉమాశంకర్, ఎండిఓ హరికృష్ణ, ఎమ్మార్వో సాయికిరణ్ అధిక సంఖ్యలో టిడిపి, జనసేన, బిజెపి కూటమినాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో 25 లక్షలతో మినీ రైతు బజార్ కు శంకుస్థాపన

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం

జగ్గంపేట -అక్టోబర్ 06 (కదిలించే వార్త) :

పల్లె వండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేటలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న మినీ రైతు బజార్ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది.జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడపా భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ భారతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు ఎంతో అండగా గతంలో రైతు బజార్లను తీసుకువచ్చారని, పట్టణాలకే పరిమితమైన రైతు బజార్లను ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం జరిగిందని అన్నారు. జగ్గంపేటలో రూ. 25 లక్షల వ్యయంతో 20 షాపులతో మినీ రైతు బజార్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీని ద్వారా రైతులు దళారులు లేకుండా నేరుగా తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ రైతు బజార్ ద్వారా జగ్గంపేటలోని 24 వేల మంది ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కలిపి 40 వేల మందికి ప్రతిరోజూ తాజా, శుభ్రమైన కూరగాయలు లభిస్తాయని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరవల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోదిరెడ్డి శ్రీనివాస్, పాండ్రంగి రాంబాబు,





గెద్దాడ సత్యవేణి, రేఖ బుల్లి రాజు, సాంబ నాయక్ డిఇ కాకినాడ, గిరిబాబు ఏఎంసీ సెక్రటరీ జగ్గంపేట,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ జీవిరెడ్డిని కలిసిన వేణుగోపాల్‌రెడ్డి

-సామాజిక, రాజకీయ అంశాలపై చర్చ

వేంపల్లె అక్టోబరు 6 (కదిలించే వార్త):



ఏపీ మాజీ ఫైబర్‌నెట్ చైర్మన్, ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ న్యాయవాది జీవిరెడ్డిని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. జీవిరెడ్డి ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీలో పలు సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలతో పాటు భవిష్యత్‌లో రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన అంశాలపై కూడా ఇరువురు చర్చించినట్లు తెలిపారు. యువత రాజకీయాల్లో మరింత చురుగ్గా పాల్గొనడం, సామాజిక సమస్యలపై స్పందించడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత ఉపాధ్యక్షుడు ములి గంగాధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

-దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి (దిల్ మాంగే) కార్యాలయంనందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

వేంపల్లె, అక్టోబరు 6 (కదిలించే వార్త):



తెలుగు యువత ఉపాధ్యక్షుడు ములి గంగాధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి (దిల్ మాంగే) కార్యాలయంనందు ఆయన ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ములి గంగాధర్‌రెడ్డి కేక్ కట్ చేయగా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరింతకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, భాష, శివ, తక్కాల షరీఫ్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు

తెలుగు యువత ఉపాధ్యక్షుడు ములి గంగాధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

-అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

వేంపల్లె అక్టోబరు 6 (కదిలించే వార్త):



తెలుగు యువత ఉపాధ్యక్షుడు ములి గంగాధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో ఆయన అభిమానులు ఇమ్రాన్, మంజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ములి గంగాధర్‌రెడ్డి కేక్ కట్ చేయగా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరింతకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్,మాబు షరీఫ్, గంగాధర్, భాష, శివ, తక్కాల షరీఫ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఇళ్లలో వాడే ఉప్పు పై అయోడిన్ పరీక్షలు

90 మంది విద్యార్థులకు పరీక్షలు.. 9 మంది నుంచి మూత్ర నమూనాల సేకరణ

వేంపల్లె అక్టోబరు 6 (కదిలించే వార్త):



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నేషనల్ అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోల్ ప్రోగ్రామ్‌లో భాగంగా తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వేంపల్లె మూడో సచివాలయం పరిధిలోని భారతి స్కూల్, ఉర్దూ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు అయోడిన్ లోపంపై అవగాహనతో పాటు పరీక్షలు నిర్వహించారు.విద్యార్థుల ఇళ్లలో వంటకు ఉపయోగిస్తున్న ఉప్పును వైద్య సిబ్బంది పరిశీలించి అందులో అయోడిన్ పరిమాణాన్ని పరీక్షించారు. మొత్తం 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అయోడిన్ లోపం ఉందా లేదా అనే అంశంపై పరీక్షలు నిర్వహించారు.అదేవిధంగా తొమ్మిది మంది విద్యార్థుల నుంచి మూత్ర నమూనాలను సేకరించి తదువరి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సూపర్‌వైజర్లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై డీఆర్ఓకు వైఎస్సార్‌సీపీ నాయకులు వినతి

కడప అక్టోబర్ 6 కదిలించే వార్త



వైఎస్సార్ జిల్లా కడపలో కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ను కలిసి ప్రజలు, అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అంద జేశారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు పోటీ చేయుచున్న అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. నో డ్యూ సర్టిఫికెట్లు ఓటర్ల జాబితా వార్డుల వర్గీకరణ .కుల దృవీకరణ పత్రాలు .త్వరగా అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి. మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా మాజీ మేయర్ పాక సురేష్ వుల సునీల్ కుమార్. నిత్యానంద రెడ్డి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ ఉమైర్ మొహమ్మద్ షఫీ.దాసరి శివప్రసాద్ షఫీ. వినోద్ కుమార. వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

80 మంది చిన్నారుల మధ్య క్రితిక జన్మదిన వేడుక

-ఎన్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రసాదం

కడప/ఆర్మూర్: అక్టోబర్ 6 కదిలించే వార్త



జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహిస్తూ ఎన్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీధర్ తన కుమార్తె క్రితిక జన్మదినాన్ని చిన్నారుల మధ్య జరిపారు. సంస్థ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాలు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి ఎం.డి. సాదిక్ అలీ సూచనల మేరకు అక్టోబర్ 5న ఆర్మూర్ మండలంలోని తపస్వి అనాథ శరణాలయంలో సుమారు 80 మంది చిన్నారులకు అన్నప్రసాదం వితరణ చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారితో ఆనందాన్ని పంచుకోవడమే నిజమైన సేవా స్ఫూర్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ముజాహిద్ పటేల్, దోమల శ్రీధర్, యూసుఫ్, ఫారుక్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శరణాలయ ట్రస్టు సభ్యులు గాజీఔన=జ సేవా కార్యక్రమాలను అభినందించారు.

శ్రీ శంకరాచార్య స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

-ఏఐఎస్బి, పి ఎస్ యు, ఏ ఎస్ వై ఎఫ్, డిమాండ్

కడప అక్టోబర్ 6 కదిలించే వార్త



చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లె సమీపంలో శ్రీ శంకరాచార్య స్కూల్ వ్యాన్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి పీఎస్యు, ఏ ఎస్ వై ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఏఐఎస్బి జాతీయ కన్వీనర్ జాలా జయవర్ధన్, పీఎస్యు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరాయుడు, ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబయ్య మాట్లాడుతూ విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పాఠశాల వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు, సీటింగ్ సామర్థ్యం, భద్రతా నిబంధనలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరారు.ప్రమాదానికి కారణాలను నిష్పక్షపాతంగా విచారించి, నిబంధనల ఉల్లంఘన తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షుడు సగిలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

కార్వేటినగరం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో రైతు సంక్షేమం కోసం, రాష్ట్ర సుభిక్షత కొరకు వరుణ యోగంప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ గారు

చిత్తూరు రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 6



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న వరుణ యోగంకార్యక్రమంలో భాగంగా, ఈరోజు కార్వేటినగరం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో ప్రభుత్వ విప్/ గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ ఎం థామస్ గారి సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలో రైతులు, గ్రామీణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పంటలకు సమృద్ధిగా నీరు అందాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ చెక్కుడు కుప్పం షణ్ముఖ రెడ్డి గారు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ భీమినేని చిట్టిబాబు నాయుడు నాయుడు గారు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ చైర్మన్ రాజశేఖర్ గారు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ చంగాల్రాయ యాదవ్ గారు, ఏఎంసీ చైర్మన్ శ్రీ జయంతి గుండయ్య గారు,గ్రాజూ చైర్మన్ జనార్ధన్ రాజు గారు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వరుణ యోగం -- రైతు సంక్షేమం,

ఎస్వీఎస్ విద్యాసంస్థల్లో మెగా జాబ్‌మేళా

-87 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

-కరెస్పాండెంట్ శ్వేత రమణ

కిర్లంపూడి అక్టోబర్ 6 (కదిలించే వార్త)



కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని ఎస్వీఎస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో వికాస ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన 12 కంపెనీల ప్రతినిధులు హాజరై సుమారు 200 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్హతలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను పరిశీలించి ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా 87 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ శ్వేత రమణ తెలిపారు. చదువుతోపాటు విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇటువంటి జాబ్‌మేళాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఒకే వేదికపై పలు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను తెలుసుకునే అవకాశం కల్పించడంతో జాబ్‌మేళాకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఎస్ రామకృష్ణ, వికాస అసిస్టెంట్ మేనేజర్ ఎన్ పవన్, నరాలశెట్టి సూర్య పర్యవేక్షించారు. వికాస ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి. రమేష్, వర్మ, రోహిత్ తదితరులు ఇంటర్వ్యూల నిర్వహణలో సహకరించారు. ఎస్వీఎస్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ఆవేదన

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతి

-7 ఏళ్లుగా పెరగని వేతనం,

-సెలవులు లేక అనారోగ్యం పాలవుతున్న ఆశా వర్కర్లు

జగ్గంపేట - అక్టోబర్ 06 (కదిలించే వార్త) :



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. 7 సంవత్సరాలుగా కనీస వేతనాలు పెంచకపోవడం, 20 సంవత్సరాలుగా ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఎలాంటి సెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు అమలవుతున్న అన్ని రకాల సెలవులను ఆశా వర్కర్లకు అమలు చేయాలని, ప్రభుత్వం చెల్లించే 10 వేల నెల జీతంలో పిహెచ్సీలకు వెళ్లడానికి 3,4 వేలు ఖర్చవుతోందని, సంబంధం లేని పనులు చేయిస్తూ అధిక జనాభాతో పనిచేయించడం వలన తీవ్ర పనిఒత్తిడికి గురవుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. కనీస వేతనాలు చెల్లించి ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల సెలవులు, దహన సంస్కారాల ఖర్చులు, 10 లక్షల ఇన్సూరెన్స్, నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

గత సర్కార్ ఫోటోల పాస్ బుక్కులకు స్వస్తి



-రాజముద్రతో రైతన్నకే శాశ్వత హక్కు

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలి

జగ్గంపేట అక్టోబర్ 06 (కదిలించే వార్త) :



జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి - మీ హక్కు రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మర్రిపాక655, బలభద్రపురం400, జె.కొత్తూరు శివారు టి.ఆర్. పేట 386 రైతులకు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వం తమ ఫోటోలతో పాస్ పుస్తకాలు పంపిణీ చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ యజమాని ఫోటో, రాజముద్రతో కూడిన శాశ్వత పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.గతంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులను ఇబ్బందులకు గురిచేసిన గొడ్డలి పార్టీ చేసిన అన్యాయం నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నామని, రీ-సర్వే ద్వారా రైతుల భూములకు న్యాయం చేస్తున్నామని అన్నారు.ప్రతి రైతు తన ఇంటి వద్ద పశుపోషణ చేపట్టాలని, రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, వాణిజ్య పంటలు వేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఎమ్మార్వో జేవియర్ రమేష్, ఆర్ ఐ జి మంగపతి నాయుడు బాబు, గద్దె మారుతి, కాపువరపు ప్రకాశం, మాజీ సర్పంచ్ బండారు చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ పైలా శివరామకృష్ణ, చింతల కన్నారావు, అడపా మైనర్, గూడుపు నాగేశ్వరరావు, మండల అధికారులు, కూటమి నాయకులు, నాలుగు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లిలో పల్లె పండుగ 3.0 ద్వారా అభివృద్ధి పరుగులు









-40 లక్షలతో 2 లక్షల 50 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన తాగునీటి పంపు

-పైప్ లైన్, విద్యుత్ 4 పోల్ స్ట్రక్చర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట - అక్టోబర్ 06 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ పంచాయతీలో పల్లె పండుగ 3.0 మహా సంబరంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ పర్యవేక్షణలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.గ్రామంలో రక్షిత మంచినీటి పథకం కింద జి.పి,జడ్.పి.పి ఫండ్స్ నిధులు రూ. 40.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 2 లక్షల 50 వేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి సంపు, పైప్ లైన్ నిర్మాణము మరియు గ్రామీణ త్రాగునీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ 4 పోల్ స్ట్రక్చర్ ను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 ద్వారా ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతోందని, కాట్రావులపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన మంచినీటి సంపును 40 లక్షలతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. మీ నాయకుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని అటువంటి నాయకుడిని మీరు ఎవరో వదులుకోవద్దు అని అన్నారు. రాబోయే రోజుల్లో కాట్రావులపల్లి గ్రామంలో నాగేశ్వరరావు కోరిన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని జ్యోతుల నెహ్రూ తెలిపారు.అనంతరం కాట్రావులపల్లి గ్రామానికి అత్యధిక నిధులతో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తానే స్వయంగా రాసిన సన్మాన పత్రాన్ని చదివించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడప భరత్, జీను మణి బాబు,ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు,రేఖ బుల్లి రాజు, గెద్దాడ సత్యవేణి, దాసరి సీతారామకృష్ణ,సుంకర సీతారామయ్య, రాయుడు శివప్రసాద్, కంటే రామారావు,పప్పు గణేశ్వరరావు,బిక్కిన బాబి,పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి,వేమగిరి రాజు,సుంకర శ్రీనివాస్, ఎల్లాటి అమ్మాజీ, గుండుపల్లి సుజాత, లంక సత్తిరాజు,ఎమ్మార్వో జేవియర్ రమేష్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో చీనీ తోటలను పరిశీలించిన హరీష్ బాబు

-తాడిమర్రి మండలం కునుకుంట గ్రామంలో ఎండిపోయిన చీనీ తోటలను తోటలను పరిశీలించిన హరీష్ బాబు

-చీనీ తోటలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ నీటి వసతి పై మంత్రి సత్యకుమార్ ప్రత్యేక చొరవ...

-చీనీ రైతులకు ఊరట.. ట్యాంకర్‌కు రూ.800 చెల్లించేలా చర్యలు

-ట్యాంకర్‌కు రూ.800 చెల్లించేలా చర్యలు.. ఫార్మ్ పాండ్స్‌కు 50 శాతం సబ్సిడీ

-చీనీ రైతులకు అండగా మంత్రి సత్యకుమార్.. ప్రత్యామ్నాయ నీటి వసతికి త్వరలోనే చర్యలు...హరీష్ బాబు

-ఫార్మ్ పాండ్స్‌కు 50 శాతం సబ్సిడీ.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి... హరీష్ బాబు

-పంట బీమా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు హరీష్ బాబు సూచన

-రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.... హరీష్ బాబు

-కునుకుంట్ల ఎస్సీ కాలనీ తాగునీటి సమస్యపై హరీష్ బాబు తక్షణ స్పందన

-కునుకుంట్ల ఎస్సీ కాలనీలో నీటి బోరును ఏర్పాటుపై అధికారులను సూచించిన హరీష్ బాబు

తాడిమర్రి, కదిలించే వార్త, అక్టోబరు 06:--





ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా ధర్మవరం నియోజకవర్గంలోని చీనీ తోటల్లో సాగునీటి కొరత ఏర్పడి చెట్లు ఎండిపోతున్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలో సాగునీరు లేక ఎండిపోతున్న చీనీ తోటలను హార్టికల్చర్ అధికారి శ్రీనివాసులుతో కలిసి హరీష్ బాబు పరిశీలించారు.

-సాగునీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన రైతులు....

కునుకుంట్ల గ్రామంలో చీనీ తోటలను పరిశీలించిన హరీష్ బాబుకు రైతులు తమ సమస్యలను వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పాటు భూగర్భ జలాలు కూడా గణనీయంగా తగ్గిపోయాయని, దీంతో తోటలకు అవసరమైన సాగునీరు అందక చీనీ చెట్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తోటల సాగు, నిర్వహణ కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుతం నీటి కొరత కారణంగా పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిందని రైతులు తెలిపారు.

-రైతుల సమస్యపై మంత్రి సత్యకుమార్ ప్రత్యేక చొరవ....

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 2వ తేదీన మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్‌తో చర్చించారని తెలిపారు. చీనీ తోటలు మరింతగా ఎండిపోకుండా రైతులకు తక్షణ ప్రత్యామ్నాయ నీటి వసతి కల్పించే మార్గాలను పరిశీలించాలని మంత్రి సూచించినట్లు చెప్పారు. రైతుల పంటలను కాపాడుకునేందుకు తక్షణ ఉపశమన చర్యలు చేపట్టేలా మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారని హరీష్ బాబు పేర్కొన్నారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని హరీష్ బాబు తెలిపారు.

-ట్యాంకర్ నీటికి రూ.800 చెల్లించేలా చర్యలు...

మంత్రి సూచనలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని హరీష్ బాబు తెలిపారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు సొంతంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసుకుని తోటలకు నీటిని సరఫరా చేసుకున్న సందర్భంలో ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చొప్పున చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించినట్లు చెప్పారు. ఈ మేరకు చెల్లింపుల విధానం, రైతుల అర్హతలు, ఇతర అవసరమైన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత హార్టికల్చర్ అధికారులతో సమన్వయం చేస్తోందని, ఇందుకోసం ప్రత్యేక అప్లికేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ అప్లికేషన్ త్వరలోనే అందుబాటులోకి రానుందని, రైతులకు ప్రక్రియను సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

-ఫార్మ్ పాండ్స్‌కు 50 శాతం సబ్సిడీ...

సాగునీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం దిశగా రైతులు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకోవాలని హరీష్ బాబు సూచించారు. రైతులు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకుంటే, ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల మేరకు 50 శాతం సబ్సిడీతో ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని హార్టికల్చర్ అధికారులతో కలిసి రైతులకు వివరించారు. వర్షాకాలంలో లభించే నీటిని ఫార్మ్ పాండ్స్‌లో నిల్వ చేసుకుని, అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్‌లో సాగునీటి సమస్యను కొంతవరకు అధిగమించవచ్చని హరీష్ బాబు తెలిపారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చీనీ తోటలతోపాటు ఇతర పంటలను కాపాడుకునేందుకు తక్షణ నీటి వసతి, భవిష్యత్ అవసరాల కోసం ఫార్మ్ పాండ్స్, పంట నష్టానికి బీమా ప్రయోజనాలు వంటి అంశాల్లో రైతులకు అవసరమైన సహకారం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

-పంట బీమా ప్రయోజనాలు అందేలా చర్యలు...

ఎల్‌నినో ప్రభావంతో కునుకుంట్ల గ్రామంలో ఎండిపోయిన చీనీ చెట్లకు పంట బీమా చేసుకున్న రైతులకు అర్హత మేరకు బీమా ప్రయోజనాలు అందేలా అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో జరిగిన పంట నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నమోదు చేయాలని కోరారు. రైతులకు అన్యాయం జరగకుండా పంట నష్టాన్ని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన రైతులకు అందాల్సిన బీమా ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని హరీష్ బాబు పేర్కొన్నారు.

-ఎస్సీ కాలనీ తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం...

అనంతరం కునుకుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి సమస్యను హరీష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన హరీష్ బాబు సంబంధిత ఎంపీడీఓతో ఫోన్‌లో మాట్లాడి, రెండు రోజుల్లోగా అవసరమైన బోరు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హరీష్ బాబు సూచనలపై ఎంపీడీఓ సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి శ్రీనివాసులు, వీఏవో గాయత్రి, బిజెపి మండల అధ్యక్షులు దేవర రాము, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణం నాయుడు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు వెంకటనాయుడు, శ్రీనివాసులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కాదు.. మీ మనిషిగా.. మీ కోసం పని చేస్తా.. పరిటాల సునీత









-ఆత్మకూరు మండలంలో రూ.5 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం

-వద్దుపల్లి - మదిగుబ్బ వరకు రూ.3.55కోట్ల నిధులతో నిర్మించిన బీ.టీ.రోడ్డు ప్రారంభం

-సచివాలయం, హెల్త్ క్లినిక్, తాగునీటి ప్లాంట్ ప్రారంభం

- మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామస్తులతో కలిసి నూతన రోడ్డుపై ప్రదర్శన

-గ్రామస్తుల బ్రహ్మరథం.. వైసీపీని వీడి టీడీపీలో చేరిన ముఖ్య నేత

-కరవు ఉన్నా చెరువులకు నీరిచ్చి పచ్చని పొలాలుగా మార్చామన్న సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

ఓవైపు కరవు... మరోవైపు మండుటెండలు ఉన్నా కూడా పొలాలకు సాగునీరు అందించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండల పరిధిలో సుమారు ఐదు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. వద్దుపల్లి గ్రామం నుండి మదిగుబ్బ గ్రామం వరకు రూ. 3కోట్ల 55లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన బీ.టీ.రోడ్డును వద్దుపల్లి దగ్గర ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అదే రోడ్డుపై ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మదిగుబ్బ గ్రామానికి ప్రచార రథంపై ప్రదర్శనగా వెళ్లారు. చుట్టూ పచ్చని పంట పొలాలు, అందమైన నూతన రోడ్డు వెంబడి మండుటెండలో సైతం నిలబడి గ్రామంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు మంగళహారతులు, గజమాలలతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం అధికారులు, నాయకుల సమక్షంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మదిగుబ్బ గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రైతులకు సబ్సిడీ పై ఉలవలు, ఎరువులను పంపిణీ చేశారు. అలాగే రూ.13లక్షల 50వేలతో నిర్మించిన త్రాగునీటి పథకం, వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. రూ. 18లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను కూడా ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఆరోగ్య రథాన్ని స్వయంగా పరిశీలించి, ప్రజలకు అందే వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. బయట మార్కెట్లో రూ. 3 వేల నుండి రూ. 5 వేల వరకు ఖర్చయ్యే 41 రకాల వైద్య పరీక్షలను ఈ ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తామని ఆమె తెలిపారు. పల్లె పండుగ 2.0' కింద రూ. 25లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజి ప్రారంభించడంతో పాటు.. గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్లు, పశువుల నీటి తొట్టెలను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు యూనిఫామ్ చీరలను అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల పిల్లల కొరకు ప్రభుత్వం నుంచి వచ్చిన ప్లేట్లు, గ్లాసులు మరియు పుస్తకాలను ఎమ్మెల్యే సునీత పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు మల్లికార్జున రెడ్డి తన సొంత ఖర్చుతో గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడీలకు పసుపు-కుంకుమలు, నూతన వస్త్రాలు మరియు స్వీట్లు బహుకరించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు మరియు గ్రామస్తులు వందలాదిగా పాల్గొన్నారు. ఇదే వేదికపై వైసీపీ నాయకుడు అంకె అశోక్ తన కుటుంబ సభ్యులతో కలిసి వైసీపీని వీడి పరిటాల సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి సునీతమ్మ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజలకు ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా రాత్రింబవళ్లు కష్టపడిన నా పార్టీ కార్యకర్తలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. మీ అలుపెరగని కృషి వలనే నేను నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యానని.. మంత్రిగా ఎమ్మెల్యే గా కంటే మీ మనిషిగా మీ కోసం పని చేస్తానన్నారు. నేను పరిటాల రవీంద్ర భార్యగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో తీవ్రమైన మండుటెండలు, కరవు ప్రభావం ఉన్నప్పటికీ మీ చెరువులకు నీరు అందించామన్నారు. అందుకే ఈరోజు ఎటు చూసినా చుట్టూ పచ్చని పంటపొలాలు కనిపిస్తున్నాయన్నారు. విద్యుత్ సమస్యల నివారణకు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేశామని.. లైనింగ్ పనులను కూడా వెంటనే పూర్తి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను ప్రణాళికాబద్ధంగా నెరవేరుస్తున్నామని.. మిగిలిన రెండు హామీలను కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం రాజకీయ కక్షలతో టీడీపీ వారనే ఉద్దేశంతో తొలగించిన పింఛన్లన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. కొత్త పింఛన్ల దరఖాస్తులు కూడా పరిశీలనలో ఉన్నాయని.. త్వరలోనే పార్టీలకు అతీతంగా కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే మా లక్ష్యమని..ఆ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ప్రతిరోజూ సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలు మేము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గుర్తించాలని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమికి ఘన విజయం అందించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ఆరోగ్యం కోసం కృషి





-ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

- 29 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

రాష్ట్రంలో ప్రారంభించిన 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలో భాగంగా అనంతపురం జిల్లాలో 29 విలేజ్ హెల్త్ క్లినిక్లను లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల శిలాఫలకాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు ఆవిష్కరించి, ఆరోగ్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ గుడివాడలో వర్చువల్ గా విలేజ్ హెల్త్ క్లినిక్లను ప్రారంభించగా, కలెక్టరేట్ లో ప్రత్యక్షంగా 29 గ్రామీణ ఆరోగ్య క్లినిక్ ల శిలాఫలకాలను ఎంపీ, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.- ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారంగా నిధులు విడుదల చేసి గ్రామీణ ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ క్లినిక్ ల ఏర్పాటు కావడం హర్షణీయమని, నిత్యం ఇక్కడికి వచ్చే వేలాది మంది పేషెంట్లకు ఇది తక్షణ వైద్య కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల నియామకానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. క్లినిక్కు వచ్చే ప్రతి ఒక్కరికీ చిరునవ్వుతో నాణ్యమైన వైద్యం అందించి ఆదర్శంగా నిలవాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

-జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వైద్యానికి పెద్ద పీట వేసిందని, వైద్యశాలకు వచ్చే రోగులకు అంకిత భావంతో వైద్యం అందించాలని కోరారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లినిక్లో అవసరమైన అత్యవసర మందులు, ప్రాథమిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు (బీపీ, షుగర్, సాధారణ రక్త పరీక్షలు తదితర 14 రకాల ప్రాథమిక పరీక్షలు) అందుబాటులో ఉంచడం జరిగిందనీ, ప్రజలు సీజనల్ రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. - ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వైసీ.సుబ్బరాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజన్న, ఎన్హెచ్ అధికారి డా.శ్రీనివాస్ రెడ్డి, మలేరియా అధికారి డా.మనోజ్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ.నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, అకౌంట్ అధికారి ఫణీంద్ర కుమార్, కిషోర్, ప్రేమ్ కుమార్, ఆరోగ్య, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సిబ్బంది, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

-AP MHC జేఏసీ ధర్నాలో సాకే హరి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :



సమాన పనికి సమాన వేతనం దక్కాలంటే మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన అస్పత్రి ఆవరణంలో మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ హెల్త్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలకు సాకే హరి పాల్గొని మద్దతుగా మాట్లాడుతూ..ఇరవై ఏళ్లుగా ప్రభుత్వంలో భాగమై స్టాఫ్ నర్సులు,ల్యాబ్ టెక్నీషియన్స్,ఫార్మా, కార్డియాసిస్టులు, కార్డియాలాజిస్టులు,ఓపి టెక్నీషియన్స్ గా ప్రజలకు సేవలందిస్తున్న వారిని గుర్తించలేదన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత కాంట్రాక్ట్ ఉద్యోగులదే అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 10,500మంది మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు గొడ్డు చాకిరీ చేస్తున్న ప్రభుత్వం గుర్తించక పోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వానికి కాంట్రాక్ట్ ఉద్యోగులంటే చిన్నచూపుగా ఉందని నెల రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పట్టించుకోలేదని వాపోయారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వ్యతిరేకంగా నేడు వైద్య సేవలను బహిస్కరించి ఉద్యమ తీవ్రత పెంచుతున్నమన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు అన్ని రకాల అవకాశాలు కల్పించేంత వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు.కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దిన్నె శరత్ బాబు వైస్ చేర్మెన్.జి వెంకట నారాయణ.కన్వీనర్ పి లావణ్య.ఏపీ జిసి ఎన్ ఏ ప్రెసిడెంట్ పి శ్రీదేవి వర్కింగ్ ప్రెసిడెంట్ జి ప్రశాంతి కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అస్సూరెన్సు కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :



రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబందించిన పనులు జరిగాయా లేదా అంటూ ఎప్పటికప్పుడు వాటి పనితీరు తెలుసుకుంటూ, ఇంకా జరగాల్సిన వాటిపై సమీక్ష చేసేందుకు నేడు విజయవాడలో అస్సూరెన్సు కమిటీ చైర్మన్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమీక్షా సమావేశంలో సహచర సభ్యులతో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.57 లక్షల ఆర్థిక సాయం పంపిణీ

-అనంతపురం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 4 మంది లబ్ధిదారులకు CMRF చెక్కుల వంపిణీ.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

అనంతపురం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4 మంది లబ్ధిదారులకు రూ.2,57,421 విలువైన CMRF చెక్కులను అందజేశారు. గోవిందవాడ, బొమ్మనహాళ్కు చెందిన గండంసెట్టి శేషప్పకు రూ.79,847, చందన, యాడికికి చెందిన అమినేని రామదేవికి రూ.85,175, ఎ. నారాయణపురానికి చెందిన నూతేటి శ్రీధర్కు రూ.24,584, రుద్రమపేటకు చెందిన డి.రత్నమ్మకు రూ.67,815 విలువైన చెక్కులను ఎంపీ అందజేశారు. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ఆర్థిక భరోసా



కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

రేపు నిరుద్యోగులకు స్వర్ణ గ్రామ / స్వర్ణ వార్డు ల శాఖ ఆధ్వర్యంలో కౌశలం కార్యక్రమం ద్వారా ఇంటర్వ్యూల నిర్వహణ

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 06 :



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతకు నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో "కౌశలం" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ITI, డిప్లొమా పూర్తి చేసిన యువతకు వివిధ ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయి. కౌశలం అసెస్మెంట్ పరీక్షను సంబంధిత స్వర్ణ గ్రామ / స్వర్ణ వార్డుల నందు పూర్తి చేసి, ప్లేస్మెంట్ కాల్ అందుకున్న అభ్యర్థులు మరియు ITI, డిప్లొమా పూర్తి చేసుకున్న అభ్యర్తులు కూడా సదరు ప్లేస్మెంట్ డ్రైవ్కు హాజరై ఇంటర్వ్యూలో పాల్గొనే అవకాశం ఉంటుంది. కనుక తెలుపబడిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసారు. ఉద్యోగం: ASSEMBLY OPREATORS (Suprajit Engineering) కంపెనీ: AVSAR HR SERVICES PRIVATE LIMITED పని ప్రదేశం: DODBALLAPURA, BANGALORE RURAL, KARNATAKA జీతం: 2,35,000 -- 2,52,000 (సంవత్సరానికి) ప్లేస్మెంట్ డ్రైవ్ తేదీ: 08.10.2026 - అర్హత కలిగిన యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. అర్హత కలిగిన యువతీ యువకులకు ఇప్పటికే సంబంధిత స్వర్ణ గ్రామ / స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా సమాచారం అందించటం జరిగిందనీ, అలాగే సదరు సమాచారమును గౌరవ ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు/ మునిసిపల్ కమీషనర్లు, మండల/ మునిసిపల్ స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డు అధికారులకు అందుబాటులో ఉంచటం జరిగిందనీ తెలియచేసారు. - అలాగే జిల్లా స్థాయిలో నిర్వహించే సదరు ప్లేస్మెంట్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతం చేయటానికి జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, ప్రిన్సిపాల్స్ ఐటిఐ మరియు పాలిటెక్నిక్ కళాశాలలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు/ మునిసిపల్ కమీషనర్లు, మండల/ మునిసిపల్ స్వర్ణ గ్రామ/ స్వర్ణ వార్డు అధికారులు పూర్తి స్థాయిలో అర్హత పొందిన అభ్యర్తులను పాల్గొనేటట్లుగా చేసి వారు ఉపాధి అవకాశాలు పొందుటకు తోడ్పాటు అందించాలని గౌరవ జిల్లా కలెక్టరు వారు కోరియున్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి అర్హులైన లబ్ధిదారుల హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా సభ్యులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలిం





-పేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించకుండా చూడాలి

-ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

-క్షేత్రస్థాయిలో గమనించిన సమస్యలు, ఇబ్బందులను సభ్యులు తెలియజేయవచ్చు.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం..

-జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి అర్హులైన లబ్ధిదారుల హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా కమిటీ సభ్యులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ సప్లయిస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించగా, ఇందులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నప్పటికీ, వాటిని నిరంతరం పర్యవేక్షించే అవకాశం ప్రజలకు కమిటీల ద్వారా లభిస్తుందని, పేద ప్రజల కోసం అమలవుతున్న ఈ పథకాల పర్యవేక్షణలో ఎవరు జోక్యం చేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డులను మహిళల పేరిట జారీ చేయడం మైలురాయిగా నిలిచిందన్నారు. గతంలో రూ.9 లు ఉన్న బియ్యం ధరకు రూ.2లకే ఇచ్చే సాంప్రదాయం నుంచి, నేడు కిలో బియ్యం బయట మార్కెట్లో రూ.70 నుండి రూ.80 వరకు ఉందని, రేషన్ బియ్యం కాజేసే వారిపై, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై విజిలెన్స్ మరియు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. షాపుల పనితీరుపై నిరంతరం నిఘా ఉంచి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి బియ్యం అందేలా చూడాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, పేదల హక్కులు భంగపడకుండా మన వంతు బాధ్యతగా సామాజిక స్పృహతో పనిచేయాలని కోరారు. కమిటీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు, సమస్యలకు అధికారులు తదుపరి సమావేశంలోపు స్పష్టమైన సమాధానాలు మరియు పురోగతి నివేదికలు అందించాలన్నారు. ప్రతి 3 నెలలకొకసారి తప్పనిసరిగా ఈ సమావేశం నిర్వహించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఎఫ్.పి.షాప్నకు ఒక ప్రత్యేక నంబర్ ఉంటుందని, ఆయా నంబర్లను పేర్కొంటూ అక్రమాలు జరుగుతున్నాయని లేదా సరిగ్గా పనిచేయడం లేదని తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకోవచ్చన్నారు. రిక్వైర్మెంట్ ప్రకారం గోధుమ పిండిని తెప్పించాలని, వాట్సాప్ లో సమస్య తెలియజేస్తే వెంటనే పరిష్కరించాలన్నారు. వీలైనంతవరకు తొందరలో సబ్సిడీతో ఉల్లిగడ్డలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. - ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2013 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (NFSA) అమలు తీరును జిల్లాలో పరిశీలించడం, వివిధ రాష్ట్రాలు తమ అనుకూలతకు అనుగుణంగా చేసుకున్న మార్పుల వల్ల అర్హులైన లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, వాటిని పరిష్కరించడం జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో గమనించిన సమస్యలు లేదా లబ్ధిదారుల ఇబ్బందులను ఈ కమిటీ దృష్టికి తీసుకురావచ్చన్నారు. సమస్యలను పరిష్కరించడానికి తగిన ప్రణాళికలు రూపొందించి, తదుపరి చర్యలు తీసుకోబడతాయన్నారు. సమస్య ఏదైనా వివరాలతో తెలియజేయాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. - ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడారు. సభ్యులు ప్రవీణ్, రామకృష్ణుడు, విజయలక్ష్మి, తదితరులు మాట్లాడుతూ నగరంలోని రామ్ నగర్, లక్ష్మీనగర్, కొవ్వూరునగర్ డీలర్ షాపులలో బియ్యం లేవని చెప్తున్నారని తెలిపారు. డీలర్లలో సగం మంది వద్ద అసలు బియ్యం అందుబాటులో ఉండటం లేదని, నెలకు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వేళల ప్రకారం బియ్యం సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ, 7వ తేదీ నాటికే నగరంలో దాదాపు షాపులన్నింటిలో బియ్యం అయిపోతున్నాయని సభ్యులు తెలిపారు. బయట స్ట్రీట్ ఫుడ్ ఎక్కువగా ఉందని, హోటల్స్ లో తనిఖీలు మరిన్ని పెంచాలన్నారు. గర్భవతులు బాలింతలకు ఫేస్ యాప్ రావడం లేదని, క్యూఆర్ కోడ్ నుంచి చాలా సమస్యలు వస్తున్నాయని తెలిపారు. బయట అనధికారిక గ్యాస్ రీఫిల్లింగ్ స్టేషన్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిపై తనిఖీలు చేపట్టాలని సభ్యులు కోరారు. రేషన్ షాపులలో కేవలం బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారని, రాగులు, జొన్నలు ఇవ్వడం లేదన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు ఫేస్ యాప్ బయోమెట్రిక్ సరిగ్గా పడకపోవడం వల్ల గత నెల రోజులుగా రేషన్ అందడం లేదన్నారు. పలు సమస్యలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. - ఈ సమావేశంలో డిఎస్ఈ శోభారాణి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి సాజిదాబేగం, ఫుడ్ ఇన్స్పెక్టర్ తస్లీమ, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నామినేట్ చేయబడిన సభ్యురాలు వి.విజయలక్ష్మి, సభ్యులు ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జ్ వి.రామకృష్ణుడు, హెచ్ఎంటీవీ సీనియర్ కరస్పాండెంట్ పి.ప్రవీణ్, రాయలసీమ జాగృతి ఫౌండేషన్ చైర్మన్ శ్రీహరిమూర్తి, బీసీఐసీ మెంబర్ తోట చెన్నప్ప, పెద్దన్న, భాష, శశిధర్, భారత్ పెట్రోలియం సీఈఓ లక్ష్మీప్రసన్న, రాజశేఖర్ వర్మ, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ని కలిసిన నూతన కళ్యాణదుర్గం డీఎస్పీ టి.దైవ ప్రసాద్

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 06 :



జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ని కళ్యాణదుర్గం నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన టి.దైవ ప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు కార్యాలయములోని ఎస్పీ ఛేంబర్లో ఎస్పీని కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం సబ్డివిజన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై ఎస్పీ పలు దిశానిర్దేశాలు చేశారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజాఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని డీఎస్పీకి సూచించారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో గ్రామీణ ఆరోగ్య సంరక్షణ బలోపేతం

-10 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

-3.27 కోట్ల వ్యయంతో అందుబాటులోకి నూతన భవనాలు

-గ్రామీణ ప్రాంతాల్లో ముంగిటికే మెరుగైన ప్రాథమిక, నివారణ వైద్య సేవలు

-ప్రజలకు తగ్గనున్న ఆర్థిక భారం

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్,06:




శ్రీ సత్యసాయి జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, ఉచిత మరియు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు జిల్లాలో మొత్తం 379 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మంజూరు కాగా, వాటిలో 292 భవన నిర్మాణాలకు ఆమోదం లభించింది. వీటిలో ప్రాథమిక దశలో 6 మండలాల పరిధిలోని 10 నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర (గ్రామ ఆరోగ్య కేంద్రాల) భవనాలు అన్ని సౌకర్యాలతో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.నిధుల సమీకరణ ఽ మౌలిక వసతులు ఈ 10 నూతన విహెచ్సి భవనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతోౖావీ-ABHIM (పిఎమ్-అభీమ్), 15వ ఆర్థిక సంఘం నిధులు, మరియు NHM-MGNREGS / MGNREGS అనుసంధానంతో నిర్మించారు. వీటి నిర్మాణానికి మొత్తం ?327 లక్షలు (?3.27 కోట్లు) వెచ్చించారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం తన సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో సజావుగా అనుసంధానించబడి ఉంటుంది. రోగులను పరీక్షించడం, వ్యాధి నిర్ధారణ, ప్రాథమిక చికిత్స అందించడం మరియు అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు సురక్షితంగా పంపడం ద్వారా సత్వర వైద్య సేవలు అందుతాయి. గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసవానికి ముందు మరియు ప్రసవానంతర సంరక్షణ, అధిక ప్రమాదం ఉన్న గర్భిణుల నిరంతర పర్యవేక్షణ, నవజాత శిశువుల ఆరోగ్యం మరియు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. బిపి (హైపర్ టెన్షన్), మధుమేహం (షుగర్), సాధారణ క్యాన్సర్లు, మరియు అంటువ్యాధుల ముందస్తు గుర్తింపునకు స్క్రీనింగ్ నిర్వహించి ఉచితంగా చికిత్స మరియు మందులు అందిస్తారు. వృద్ధుల సంరక్షణ, మానసిక ఆరోగ్యం, కంటి, చెవి-ముక్కు-గొంతు, నోటి ఆరోగ్య పరీక్షలతో పాటు ఉపశమన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. కౌమారదశలో ఉన్న బాలబాలికలకు పోషణ, ఋతు పరిశుభ్రతపై అవగాహన, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్ సేవలు అందజేస్తారు. ప్రతి కేంద్రంలో ఆమోదించబడిన 14 రకాల పాయింట్-ఆఫ్-కేర్ రోగనిర్ధారణ(Diagnostic) ✓రీక్షలు మరియు 105 రకాల రాష్ట్ర అత్యవసర ఉచిత మందులు అందుబాటులో ఉంచబడ్డాయి. గ్రామ స్థాయిలోనే ఈ ఆరోగ్య కేంద్రాలు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేయడం ద్వారా అనవసర ప్రయాణ ప్రయాసలు, వ్యాధి నిర్ధారణలో జరిగే జాప్యం మరియు వైద్యం కోసం నిరుపేద కుటుంబాలు పెట్టే సొంత ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామీణ మరియు బలహీన వర్గాల ప్రజలందరూ ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఎంఅండ్హెచ్ఓ ఫైరోజా బేగం,డిసిహెచ్ఎస్ శ్రీకాంతి, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ మంజువాణి,ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త శ్రీదేవి,భాగ్యలక్ష్మి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సంఘాల నాయకులకు ఆర్ఎంవో సమక్షంలో క్షమాపణలు చెప్పినా కూడా లితలొగ్గని దివ్యాంగుల సంఘాల నాయకులిలి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :




ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, వసంత కుమార్ మాట్లాడుతూ గత నెల 19వ తేదీ శనివారం రోజున దివ్యాంగులకు బస్సులలో కేటాయించిన సీట్లలో రెండు సీట్లను కూడా దివ్యాంగులకే కేటాయించే విధంగా నోటీసులను ప్రతి బస్సులో అతికించాలని డిఎం గారిని అడిగే పక్షంలో బస్సు డిపోలోకొందరు, దివ్యాంగుల నాయకుల పైన ఇక్కడి సిబ్బంది మీకు ఏం పని మీకు సంబంధం లేదు మీరు రావద్దని చెప్పి దివ్యాంగుల సంఘాల నాయకుల పైన ఇస్టా రీతిన చెప్పలేని భాషలో దూషించిన పక్షంలో గత నెల 19వ తేదీనే మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు అలాగే ఆర్ఎం గారికి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది . త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కి మాధవయ్య,అనిల్ కుమార్, బంగారప్ప అను ముగ్గురు సిబ్బంది వచ్చి దివ్యాంగ సంఘాల నాయకులకి క్షమాపణలు చెప్పినా కూడా మిగతా ఇద్దరు రానిపక్షంలో దానిపైన ఇంకా నిర్ణయం తీసుకోవడం లేదు. అలాగే ఈరోజు ఆర్ఎంఓ ఆఫీస్ నందు ఆర్ఎం గారి సమక్షంలో బంగారప్ప అనే అతను ఒక్కడే క్షమాపణలు చెప్పడం జరిగింది... మిగతా అనిల్ కుమార్,,మాధవయ్య, ఈశ్వరయ్య, అనే సిబ్బంది ఇంతవరకు వచ్చి క్షమాపణలు చెప్ప లేదు వాళ్లకు కొంచమైన జాలి లేదు దివ్యాంగులు అంటే దయా, జాలి అనేది ఏమాత్రం లేదు .కాబట్టి వాళ్లపైన చర్యలు తీసుకోమని ఆర్ ఎం గారికి చెప్పడం జరిగింది. వెంటనే స్పందించిన ఆర్ ఎం గారు అనిల్ కుమార్ అనే తాత్కాలిక డ్రైవరుని విధుల నుంచి తొలగించడం జరిగింది. అలాగే మాధవయ్య, బంగారప్ప అనే డ్రైవర్లను సస్పెండ్ చేయడం జరిగింది. ఏపీఎస్ఆర్టీసీ అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రతి బస్సుల నందు దివ్యాంగులకు కేటాయించిన సీట్లను దివ్యాంగులకే,కేటాయించాలని అది కండక్టరే దానిపైన చొరవ తీసుకొని దివ్యాంగులకు సీట్లను కేటాయించాలని అది ఆ బస్సు కండక్టర్ చొరవ తీసుకునే విధంగా ఉండాలనిరిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి అలాగే వికలాంగుల, హక్కుల జాతీయ వేదిక మరియు అనంతపురం, జిల్లా అధ్యక్షులు వసంత కుమార్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి జిల్లా కార్యదర్శి సెల్వునిషా కదిరి నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యనారాయణ చారి ఉపాధ్యక్షుడు మంజునాథ అలాగే ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షుడు అల్లావుద్దీన్, కార్యదర్శి రసూల్, ఆంజనేయులు, శివన్న జిల్లా కార్యదర్శి రాజేష్, కళ్యాణదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడు దొన స్వామి ఇతర దివ్యాంగ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు

SRIT E-Sustaiఅ క్లబ్ ప్రారంభం
అధికారిక లోగో ఆవిష్కరణ



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (SRIT), అనంతపురములోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ECE) విభాగం ఆధ్వర్యంలో నూతన విద్యార్థి క్లబ్ లిజు–ూబర్ఝుఅలిను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధికారిక లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి *IIITణవీ కర్నూలుకు చెందిన డా. కె. వివిన్ దాస్‌లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. SRIT ప్రిన్సిపాల్ లిడా. జి. బాలకృష్ణలి క్లబ్ లోగోను ఆవిష్కరించారు. *»»Innovate. Sustain. Impact.”లి అనే నినాదంతో రూపొందించిన ఈ లోగోలో ఎలక్ట్రానిక్స్, సాంకేతికత మరియు పర్యావరణ సుస్థిరతకు సంబంధించిన అంశాలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా డా. జి. బాలకృష్ణ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఇంజినీరింగ్ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సుస్థిర అభివృద్ధికి ఉపయోగించేలా విద్యార్థులను ప్రోత్సహించడంలో జు–ూబర్ఝుఅఅ క్లబ్ కీలకంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జుజజు విభాగాధిపతి లిడా. ఎం.ఎల్. రవిచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ లిలిడా. యు. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ లిలిడా. ఎం. రంజిత్ రెడ్డి, డైరెక్టర్ లిలిడా. డి. సాయి చైతన్య కిశోర్‌లి తదితరులు పాల్గొన్నారు. E-Sustain క్లబ్ తొలి కార్యక్రమంగా లి“ణ=ూచీజు–ూచీ×జూ: ూవఅంవ ్ఞ Innovate • Flyμμ* పేరుతో ప్రాక్టికల్ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ కోర్సును నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ డిజైన్, వాటి అనువర్తనాలపై విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం అందించనున్నారు. క్లబ్ నూతన విద్యార్థి కార్యవర్గంలో *IV ECE విద్యార్థి ూ. ప్రమోద్ కుమార్, ×II ECE విద్యార్థి ూ. సుదర్శన్, II ECE విద్యార్థినీ. లహరి రెడ్డిలి స్టూడెంట్ ప్రెసిడెంట్లుగా బాధ్యతలు స్వీకరించారు. సాంకేతిక ఆవిష్కరణల ద్వారా సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.

ఆపరేషన్ త్రిశూల్ ...





–గుమ్మగట్ట మండలం -- వీరాపురం గ్రామంలో పోలీస్ అవగాహన కార్యక్రమం :-

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

గుమ్మగట్ట మండలం 75 వీరాపురం గ్రామంలో కల్యాణదుర్గం డివిజన్ నూతన డీఎస్పీ శ్రీ దైవ ప్రసాద్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలు, వారి సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలతో మాట్లాడారు. డీఎస్పీ గారు మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం రావాలనే కోరిక సహజమేనని, అయితే ఉద్యోగం లభించలేదని నిరాశ చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యవసాయం చేయడం ఏమాత్రం తక్కువ కాదని, రైతే దేశానికి వెన్నెముక, రైతే రాజు అని పేర్కొన్నారు. చిన్నచిన్న విషయాలకు పరస్పరం గొడవలు పడకుండా, సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గొడవలకు దూరంగా ఉండి గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

-మహిళల భద్రతపై అవగాహన :-

మహిళల సమస్యలపై ప్రత్యేకంగా స్పందించిన డీఎస్పీ, కుటుంబ సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు ఆత్మహత్యలకు పాల్పడటం పరిష్కారం కాదని, ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, మహిళలు లేదా బాలికలకు వేధింపులు, దాడులు, బెదిరింపులు, గృహహింస వంటి సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని భరోసా ఇచ్చారు.

- సైబర్ నేరాలపై అవగాహన :-

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ూవీ/డెబిట్ కార్డు వివరాలు, ఓ్టా, ఖూ× ్రా×చీ, పాస్‌వర్డ్‌లు వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని తెలిపారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్, ఖ్జ, ఉద్యోగం, లోన్, లాటరీ తదితర పేర్లతో మోసం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

-బాల్య వివాహాలపై అవగాహన :-

బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం మరియు మంచి భవిష్యత్తు కల్పించడం తల్లిదండ్రులు మరియు సమాజం యొక్క బాధ్యత అని తెలిపారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాలపై అవగాహన :- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. గ్రామంలో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

-పిల్లలు, యువత భద్రతపై అవగాహన :-

పిల్లలు మరియు యువత సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు అతిగా అలవాటు పడకుండా, వాటిని అవసరమైన మేరకే ఉపయోగించాలని సూచించారు. చదువు, క్రీడలు, ఆరోగ్యం మరియు భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన :- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాజకీయ లేదా వ్యక్తిగత విభేదాలతో పరస్పరం గొడవలకు దిగకుండా సంయమనం పాటించాలని డీఎస్పీ సూచించారు. ఇతరుల మాటలు విని గొడవల్లోకి దిగి కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తును నష్టపరుచుకోవద్దని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలు, బెదిరింపులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా, ఎన్నికలు ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అలాగే సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు మరియు వివాదాలకు దారితీసే పోస్టులను ప్రచారం చేయకూడదని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రజలు ఎలాంటి సమస్య ఎదురైనా ఎప్పుడైనా పోలీసులను సంప్రదించవచ్చని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణదుర్గం డీఎస్పీ శ్రీ దైవ ప్రసాద్ తో పాటు రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకట రమణ, గుమ్మగట్ట ూ× శ్రీ చిన్న రాయుడు, గుమ్మగట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు కడసారి వీడ్కోలు.





అన్నమయ్య జిల్లా, మదనపల్లె, క్రైమ్, కదిలించ ్ఞ వార్త, అక్టోబర్ 06 :

నందలూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 2003 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ మూర క్రిస్టఫర్ (ఎజ–166) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ క్రిస్టఫర్ మరణం వల్ల జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తో ఆర్ఐ (వెల్ఫేర్) ఎం.రవికుమార్ కడపలోని క్రిస్టఫర్ నివాసానికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం మృతుని భార్య ఎస్. శ్రీకళకు పోలీసు శాఖ తరఫున,1లక్ష తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులు రిమ్స్ పరిధిలోని శ్మశాన వాటికలో మంగళవారం క్రిస్టఫర్ అంత్యక్రియలు నిర్వహించారు.

భీమవరంలో తెల్లకాగితం యూనిట్ సందడి



-మాట్లాడుతున్న తెల్లకాగితం యూనిట్ సభ్యులు

కదిలించే వార్త, అక్టోబర్ 06 :

'తెల్ల కాగితం' సినిమా అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుందని మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థాన ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, చైర్మన్ బోండాడ నాగ భూషణం అన్నారు. మంగళవారం భీమవరం మావుళ్ళమ్మను ఈ చిత్ర హీరో రోషన్, హీరోయిన్ నక్షత్ర, డైరెక్టర్ రమేష్ దర్శించుకున్నారు. ఆలయ కళా వేదికపై అరసవల్లి చారిట బుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వారికి అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ట్రస్టు సభ్యులు, చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భీమవరానికి చెందిన రమేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించి మంచి విజయాన్ని అందుకోవడం మన భీమవరానికే గర్వకా రమని అన్నారు. మరెన్నో చిత్రాలు చేసి పెద్ద దర్శకుడిగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా హీరో రోషన్, హీ రోయిన్ నక్షత్ర, డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ భీమవరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోనే పదిహేను రోజులపాటు షూటింగ్ చేశా మన్నారు. అనంతరం వారిని సత్కరించారు. భీమవరం పద్మాలయ థియేటర్‌లో యూనిట్ సభ్యులు సందడి చేశారు. చెరుకువాడ రంగసాయి, ఆలయ పాలకవర్గ సభ్యులు, చిత్ర యూనిట్ సభ్యులు, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు.



పారిజాతగిరి శ్రీవారి క్షేత్రంలో పవిత్రోత్సవాలు

-పారిజాతగిరి ఆలయంలో పవిత్రోత్సవాల పూజలు

కదిలించే వార్త,

మడకశిరలో రూ. 1.20 కోట్లతో నూతన =DO కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ

-పాలనను ప్రజల చెంతకు చేర్చడమే ప్రభుత్వ ధ్యేయం: బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత

-ఎమ్మార్వో (MRO) కార్యాలయ ఆవరణలోనే ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు

-హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, కదిలించే వార్త,అక్టోబర్,06:

మడకశిర నియోజకవర్గ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత స్పష్టం చేశారు.మడకశిర పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో రూ. 1.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డివిజనల్ రెవెన్యూ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవిత,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, హిందూపురం ఎంపీ బి.కె. పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్.ఎస్. రాజు, , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని శంకుస్థాపన పలకను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మడకశిర నియోజకవర్గం ఎక్కువగా రైతాంగంపై ఆధారపడిన ప్రాంతమని, ఏ పంటనైనా పండించగల గొప్ప సత్తా ఉన్న నేల అని కొనియాడారు.మడకశిర ప్రజలు తమ పనుల నిమిత్తం పెనుగొండ ప్రాంతానికి రావడం పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి సత్యసాయి జిల్లాలో మరొక కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి సభ ముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మడకశిర నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక నాయకులు, కలెక్టర్, రెవెన్యూ మంత్రి మరియు హోం మంత్రులతో సైతం నిరంతరం సంప్రదిస్తూ పోరాడుతున్నారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మరియు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని, పరిశ్రమలు, ఉపాధి, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మడకశిర ప్రజలు చూపుతున్న మితిమీరిన ప్రేమాభిమానాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ...

మడకశిర నియోజకవర్గానికి ప్రత్యేక రెవెన్యూ డివిజన్ కావాలని స్థానిక ఎమ్మెల్యే విజ్ఞప్తి చేయగా, ప్రభుత్వ పరిశీలన అనంతరం





నూతన డివిజన్ ఏర్పాటు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు.గతంలో రెవెన్యూ రికార్డుల్లో జరిగిన పొరపాట్లను (భూమి ఒకరి పేరు మీద, అనుభవంలో మరొకరు, పాస్ పుస్తకాలు ఇంకొకరి వద్ద ఉండటం వంటి సమస్యలు) సరిదిద్దేందుకు రీసర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.రీసర్వే ద్వారా అసలైన యజమానులకు ఎంత విస్తీర్ణం ఉంది, పేరు సరిగ్గా ఉందో లేదో ఇ–కేవైసీ (వ–ఖ్జ) ద్వారా ముందుగానే సరి చూసుకున్న తర్వాతే ప్రభుత్వం రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తుందని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు 165 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, మార్చి 2027 నాటికి మిగిలిన అన్ని గ్రామాల్లో పూర్తి చేసి రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని వెల్లడించారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మడకశిర నియోజకవర్గాన్ని ఇతర నియోజకవర్గాలతో పోటీపడి ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రజలు కృషి చేయాలని కోరారు.

-ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ...

మడకశిర, అమరాపురం ప్రాంత అభివృద్ధి ఉ టవర్లు మన పార్లమెంట్ పరిధిలోని 6 మంది శాసనసభ్యుల ద్వారా అత్యధిక సంఖ్యలో టవర్లను తీసుకువచ్చామని తెలియజేశారు.ఇంకా మడకశిర మరియు అమరాపురం వంటి అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో టవర్లు రావాల్సిన అవసరం ఉందని, వాటిని ఈ బడ్జెట్‌లో తప్పకుండా తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గాను, ఎమ్మెల్యేగాను, ఇప్పుడు ఎంపీగాను ఈ ప్రాంతానికి గరిష్ట స్థాయిలో నిధులు మరియు అభివృద్ధి పనులు తీసుకువచ్చానని గుర్తుచేశారు.ఈ ప్రాంత రుణాన్ని ఎప్పటికీ తీర్చుకుంటానని చెప్పారు.2019 నుండి 2024 మధ్య కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ. 1,000 కోట్లు కాక కనీసం రూ. 5 కోట్లు కూడా వెచ్చించలేదని విమర్శించారు. రాయలసీమ ప్రాంత దాహార్తిని తీర్చే లక్ష్యంతో ఆనాడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) గారు హంద్రీ–నీవా ప్రాజెక్టు ప్రారంభించగా, దానిని పూర్తి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని అన్నారు.సుమారు రూ. 3,000 కోట్ల నిధులు వెచ్చించి మాల్యాల నుండి కుప్పం వరకు హంద్రీ–నీవా ద్వారా సాగునీరు/తాగునీరు అందిస్తున్నారని, మడకశిర ప్రాంతానికి కూడా ఇవి అందుతాయని వెల్లడించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్.ఎస్. రాజు మాట్లాడుతూ... నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులతో ప్రాంతీయంగా వేగవంతమైన అభివృద్ధిని చూస్తున్నామని పేర్కొన్నారు. భూమిపూజ కార్యక్రమం అనంతరం నూతన ఆర్డీఓ వాహనాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే ఎమ్.ఎస్. రాజు ప్రారంభించి, స్వయంగా డ్రైవ్ చేశారు. ఈ భూమిపూజ మహోత్సవంలో ఆర్డీఓ ప్రసన్న లక్ష్మి,తహసీల్దార్ ముకుంద,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మడకశిర పట్టణ ప్రముఖులు,కూటమి నేతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి





-కనీస వేతనం అమలు చేయాలి: సీఐటీయూ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

ంఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులందరికీ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వయ్యాపుల కేశవ్ గారి క్యాంపు కార్యాలయంలో మంత్రి అందుబాటులో లేకపోవడంతో ఆయన వ్యక్తిగత సహాయకులు రామచంద్ర గారికి వినతిపత్రం అందజేశారు. రాప్తాడు ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీత గారి కార్యాలయంలో, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి గారి పీఏకు కూడా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశాఖలో 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు అన్ని రకాల సెలవులు అమలు చేయాలని, సంబంధం లేని పనులు అప్పగించకుండా వని భారాన్ని తగ్గించాలని కోరారు. జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ మరణించినప్పుడు అంత్యక్రియల ఖర్చులకు రూ. 15,000 అందించాలని, కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, అర్హులైన కుటుంబ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రాట్యుటీ సీలింగ్ ఎత్తివేయాలని, నాణ్యమైన యూనిఫాం, మొబైల్ ఫోన్లు అందించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సీ. మాలతి, జిల్లా కార్యదర్శి ఎం. నాగమణి, కోశాధికారి భారతి, ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరమ్మ, గాయత్రి, మల్లిక, సరోజతో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

అనంతపురం, విద్య, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

అనంతపురంలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నాలుగో సంవత్సరం విద్యార్థులకు “కెరీర్ అవకాశాలు -- విజయానికి మార్గదర్శకం” అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన రాజరాజేశ్వరి విద్యాసంస్థల ప్లేస్‌మెంట్స్ డీన్ డా. భీమేశ్వర్ రెడ్డి ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు కెరీర్‌పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో అకడమిక్ పరిజ్ఞానంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, ఆత్మవిశ్వాసం ఉద్యోగ సాధనలో కీలకమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గ్లోబల్ సర్టిఫికేషన్లు సాధించడం ద్వారా విద్యార్థులు తమ కెరీర్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఫ్రెషర్ల నుంచి ఎలాంటి నైపుణ్యాలను ఆశిస్తున్నాయి, నియామక ప్రక్రియలకు ఎలా సిద్ధం కావాలి, విజయవంతమైన కెరీర్ కోసం ఎలాంటి రోడ్‌మ్యాప్ రూపొందించుకోవాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాల నిర్వహణను కళాశాల చైర్మన్ డా. కిషోర్ వల్లె, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో



కళాశాల డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, కార్పొరేట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వహీదా, అధ్యాపకులు మరియు నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతలో భక్తిశ్రద్ధలతో వరుణ యాగం--వరుణ జపం





-1వ రోడ్డు శివాలయంలో యాగం, సహస్ర ఘటాభిషేకం

-యాగంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమాదేవి, టీడీపీ నాయకులు

-వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో కార్యక్రమం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో వరుణ యాగం -- వరుణ జపం, సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు ఎమ్మెల్సీ రమాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, టిడిపి యువనాయకుడు బోయపాటి శివరామ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో యాగానికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో సంపృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు ప్రజలు, రైతాంగం బాగుండాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ లోకకల్యాణ యాగాన్ని నిర్వహించారు. అత్యంత వైభవంగా జరిగిన యాగం, వేద మంత్రాలతో ఆలయ ప్రాంతం మొత్తం ఒక ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నేతలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమాదేవి గారు, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరిలు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వరుణ దేవుని కృపతో జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా సంపృద్ధిగా వర్షాలు కురిసి కరవు కాటకాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. నాగేంద్రుడు, టిడిపి నాయకులు చరిత, దళవాయి వెంకటనారాయణ, బోయపాటి శ్రీధర్, సాకే లక్ష్మీనరసింహ, గోపాల్ గౌడ్, కదిరప్ప, కేశవ నాయుడు, వన్నూరప్ప, టైలర్ సీనా,



సున్నం శ్రీనివాసులు, సుధీర్ యాదవ్, కుమారస్వామి, దాసరి చంద్రకళ, ప్రశాంతి, లక్ష్మి, గీతాంజలి, ఆలయ కమిటీ సభ్యులు దిలీప్ కుమార్, రాజు, రామాంజనేయులు, ఆదిశేషయ్య, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఆ పార్టీల అసత్య ప్రచారాలు

-ఎమ్మెల్యే దగ్గుపాటిపై చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పం దించిన టిడిపి నాయకులు

-తల్లి పార్టీ-పిల్ల పార్టీ మళ్లీ ఒకటయ్యాయి

-ధైర్యం ఉంటే సాక్షాలతో ముందుకు రావాలని టిడిపి నాయకుల సవాల్


అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసిపి, కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు ఒక్కటై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిపై ఆరోపణలు చేస్తున్నారని.. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిపై ఆ పార్టీ నాయకులు చేసిన ఆరోపణల మీద వారు తీవ్రంగా స్పందించారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్ లు మీడియాతో మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఈ 26 నెలల కాలంలో ఏం అభివృద్ధి చేశారన్నది..నగరంలో ఎక్కడ చూసినా కనిపిస్తుందన్నారు. ఈ అభివృద్ధి విషయంలో ప్రజలంతా ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లు ఎలాంటి అభివృద్ధి చేయకుండా.. ఇప్పుడు తెరపైకి వచ్చే విమర్శలు చేస్తున్నారని వైసీపీ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నామరూపాలు లేని కాంగ్రెస్ పార్టీతో జతకట్టి కమ్యూనిస్టు పార్టీ నాయకులను తోడుగా తెచ్చుకొని ఎమ్మెల్యే దగ్గుపాటిపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుద్రంపేటలో ఉన్న భూ వివాదం గురించి మాట్లాడుతున్నారని... అది ఎస్సీలకు సంబంధించిన భూ వ్యవహారమని.. ఇది చాలా ఏళ్లుగా నడుస్తోందన్నారు. అలాగే నారాయణపురంలో ఏదో భూ వివాదం జరిగితే దానిని ఎమ్మెల్యేకి ఆపాదిస్తున్నారన్నారు. సాయినగర్ లో మైనార్టీ కుటుంబానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మధ్య



ఇంటి వివాదాన్ని కూడా ఎమ్మెల్యేకి ఆపాదించారన్నారు. అక్కడ కంటి అద్దాల దుకాణానికి తాళం వేసింది ఎవరు అని నిలదీశారు. చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన వైసిపి నాయకులు ఈ పని చేస్తే ఎమ్మెల్యే కేసు పెట్టించారన్నారు. ఇవే కాకుండా సోమవారం రోజు బాధితులు చెబుతున్న మాటల ప్రకారం చూస్తే నాలుగేళ్ల నుంచి భూమి వివాదం ఉంటే దానికి ఎమ్మెల్యే నే కారణం అని చెప్తున్నారన్నారు. నాలుగేళ్ల క్రితం అధికారంలో ఎవరున్నారు.. ఎవరు ఇలాంటి కబ్జాలకు పాల్పడ్డారన్నది అందరికీ తెలుసునన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఉంటున్న ఇళ్లు కూడా కబ్జా అని, జీరో8 భూములను ఎన్నో కబ్జా చేశారని అన్నారు. ముందు వాటి గురించి మీరు మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే చేసినట్టుగా చెబుతున్న వాటిపై ఒకటైనా ఆధారం ఉంటే తీసుకొని రావాలని సవాల్ విసిరారు. మరోవైపు వైసీపీ మైనార్టీ నాయకుడు రిజ్వాన్ గతంలో వక్ఫ్ బోర్డ్ లో ఉన్నప్పుడు ఏం కార్యక్రమాలు చేశారో సమాధానం చెప్పాలన్నారు. అసలు ఆయన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. ఇప్పటివరకు 7.50 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తే అందులో సుమారు నాలుగు కోట్ల రూపాయల వరకు మైనార్టీలకు ఇచ్చారని.. అది ఎమ్మెల్యే దగ్గుపాటికి మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. వైసిపి నాయకులు ఐదేళ్ల పాలనలో కనీసం ఒక 50 మంది మైనారిటీలకైనా సాయం చేశారా అని నిలదీశారు. సిపిఐ అంటే తమకు ఒక గౌరవం ఉందని.. అలాంటి పార్టీ కూడా అవినీతి పార్టీలతో జతకట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో ఏదైనా మాట్లాడితే సమాధానం చెప్తాము కానీ ఇలా ఇష్టం వచ్చినట్లు ఎన్నికల ముందు ఆరోపణలు చేస్తూ పోతే ఊరుకునేది లేదని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, కడియాల కొండన్న, బెస్త పవన్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ లు రాజారావు, వన్నురప్ప, చేవల హరి, కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, కృష్ణం రఘు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయపాటి బాలప్ప, టిడిపి నాయకులు కదిరప్ప, గోళ్ళ సుధాకర్ నాయుడు, సున్నం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొత్త చెరువు మండలంలో పర్యటించి సుమారు రూ.31.76 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు



పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 06 :

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎంపీ పార్థసారథి కొత్త చెరువు మండలం లో వర్యటన సందర్భంగా కొత్త చెరువు మండల టీడీపీ ,బిజెపి , జనసేన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆహ్వానం కొత్త చెరువు మండలం లో రూ.31.76 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎంపీ పార్థసారథి కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులతో కలిసి పనులను ప్రారంభిస్తారు. ఉదయం 8 గంటలకు కొత్త చెరువు మండలంలోని నారేపల్లి లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి వివిధ పనులను ప్రారంభిస్తారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృషితో ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహాయ సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల లో చేపట్టిన సుమారు రూ.31.72 కోట్లతో బుధవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని కూటమి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని కోరారు. కొత్త చెరువు మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు.. ఉదయం 8 గంటలకు నారేపల్లి 8:30 గంటలకు మైల సంద్రం ఉదయం 9.30కేశాపురం ఉదయం 10 గంటలకు కొడవగానిపల్లి ఉదయం 10 .30 గంటలకు తిరుమల దేవరపల్లి దయం 11 గంటలకు లింగారెడ్డిపల్లి ఉదయం 11.30 గంటలకు కొత్తచెరువు మధ్యాహ్నం 12 గంటలకు నాగిరెడ్డిపల్లి ఽధ్యాహ్నం 12 .30 గంటలకు వంగంపల్లి మధ్యాహ్నం 1 గంటకు ఇరగంపల్లి ఽధ్యాహం 1.30 గంటలకు తలమర్ల మధ్యాహ్నం 2 గంటలకు ఇండ్ల వెంకటాంపల్లి మధ్యాహ్నం 3గంటలకు మీర్జాపురం మధ్యాహ్నం 3.30 గంటలకు మరకుంట్లపల్లి సాయంత్రం 4 గంటలకు పోతులకుంట సాయంత్రం 4.30 గంటలకు పుల వాండ్లపల్లి సాయంత్రం 5 గంటలకు నారాయణపురంసాయంత్రం 5.30 గంటలకు ఎర్రబెల్లి సాయంత్రం 6 గంటలకు చంద్రాసుపల్లి సాయంత్రం 6.30 బైరావురం రాత్రి 7 గంటలకు సాయి నగర్ రాత్రి 7.30 గంటలకు ఓబులదేవర పల్లి రాత్రి 8 గంటలకు కే.లోచర్ల పంచాయతీ వారిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇవే. కొత్తచెరువు - 134.54 లక్షలు గోరంట్ల పల్లి -15 లక్షలు తిరుమలదేవర పల్లి - 13 లక్షలు మైలేపల్లి - 5 లక్షలుకనిసెట్టిపల్లి - 10 లక్షలు వంగం పల్లి - 10 లక్షలు ఓబులదేవర పల్లి - 3 లక్షలు అప్పలొల్లపల్లి - 10 లక్షలు ఇరగం పల్లి - 9 లక్షలు కేశాపురం - 32.70 లక్షలు కేశాపురం - 37.10 లక్షలు నారేపల్లి - 8 లక్షలు-రేపల్లి - 12.4 లక్షలు ూతులకుంట - 16 లక్షలు లమర్ల - 23.95 లక్షలు నీర్జపురం - 13.20 లక్షలు వెంకటాపురం - 3.45 లక్షలు మైలసముద్రం - 35 లక్షలు నారాయణపురం - 4.60 లక్షలు బండ్లపల్లి - 4.60 లక్షలు కమ్మవారి పల్లి -2.50 లక్షలు చంద్రసవల్లి - 11 లక్షలు ఎర్రవల్లి - 16 లక్షలు బైరావురం - 20 లక్షలు గౌనికుంట పల్లి - 8 లక్షలు ఓబులదేవర పల్లి - 6 లక్షలు సాయి నగర్ - 10 లక్షలు నాగిరెడ్డి పల్లి - 7 లక్షలు ఇరగం వల్లి - 6 లక్షలు రగం పల్లి - శాస్కి - 95 లక్షలు చంద్రసపల్లి - ఎర్రవల్లి బ్రిడ్జి 1- 3.87 కోట్లు 2వ బ్రిడ్జి - 4.02 కోట్లు కె.లోచర్ల - 28.50 లక్షలు కొదపగాని పల్లి - 24.50 లక్షలు లింగారెడ్డి పల్లి - 3 లక్షలు కదిరేపల్లి నుండి బండ మీద వల్లి - 37 లక్షలు = ఽ దీ రోడ్డు నుండి నారేపల్లి - 35 లక్షలు నారేపల్లి - 38 లక్షలు కొత్తచెరువు రోడ్డు నుండి గోరంట్ల పల్లి -49 లక్షలు కొత్తచెరువు రోడ్డు నుండి గోరంట్ల పల్లి - 150 లక్షలు కొత్తచెరువు వన్ స్టాప్ సెంటర్ - 60 లక్షలు బైరాపురం నుండి శెట్టి పల్లి రోడ్ - 4.11 కోట్లు అప్పలవాండ్ల పల్లి నుండి మారకుంట పల్లి - 2.55 కోట్లు ఒన్నూరు పల్లి నుండి నారాయణపురం 1.15 కోట్లు కొత్తచెరువు స్టేడియం - 2 కోట్లు రైల్వే వర్క్ - 3 కోట్లు మారకుంట పల్లి - 11 లక్షలు అటిజం సెంటర్ - 40 లక్షలు దీ.జ . జెవశ్రీటుఖీవ హాస్టల్ రిపేర్లు - 40 లక్షలు మొత్తం - 31.76 కోట్లు

మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





మడకశిర, కదిలించే వార్త, అక్టోబర్ 06:

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులు, ఔషధ నిల్వ కేంద్రాలను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ వార్డులను సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఉచితంగా మందులు అందుతున్నాయా, డాక్టర్లు మరియు సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, శానిటరీ విభాగాల్లో పరిశుభ్రత అత్యంత ముఖ్యాంశమని, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు మరియు అత్యవసర మందులు తగినంత వరిమాణంలో ఉన్నాయా లేదా అని స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది, పారామెడికల్ స్టాఫ్ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, అత్యవసర సమయాల్లో రోగులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

- వైద్యులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు...

"గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద రోగులకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం. ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ గౌరవప్రదమైన సేవలు అందాలి. సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి. త్వరితగతిన అవసరమైన సౌకర్యాలు మెరుగువరచడానికి జిల్లా యంత్రాంగం తరపున తగిన చర్యలు తీసుకుంటాం," అని జిల్లా కలెక్టర్ అధికారులకు మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో మడకాసిర ఆర్డీఓ ప్రసన్న లక్ష్మి,తహసీల్దార్ ముకుంద,స్థానిక డాక్టర్లు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైద్ధాంతిక విద్యకే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

-ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రోకంట్రోలర్లు మరియు 3ణ ప్రింటింగ్‌లో ప్రత్యక్ష ప్రయోగాలు

-విద్యార్థులకు ఉచితంగా ప్రాక్టికల్ డిజిటల్ విద్యను అందించే వినూత్న మొబైల్ ల్యాబ్

-జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ప్రదర్శనలు మరియు శిక్షణ

-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





కొత్తచెర్వు, కదిలించే వార్త, అక్టోబర్.06 :

పాఠశాల, కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తచెర్వు జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) మరియు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో సిద్ధం చేసిన "ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్" (Lab on Wheels) ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఆధునిక STEM (Science, Technology, Engineering, and Mathematics) విద్యను అందించడంలో ఈ మొబైల్ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు కూడా హై-టెక్ పరిజ్ఞానాన్ని నేరుగా చెంతకే చేర్చడం అభినందనీయమని కొనియాడారు.ఈ మొబైల్ ఇన్నోవేషన్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు పలు నూతన సాంకేతిక అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు ఎలక్ట్రానిక్ కాంపోనెంట్లు, సెన్సార్లు, LEDు, మోటార్లు, స్విచ్‌లు మరియు ప్రాథమిక సర్క్యూట్ డిజైనింగ్‌పై అవగాహన. నిత్యజీవితంలో విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో స్వయంగా చేసి చూసే అవకాశం. రోబోట్ భాగాలు, సెన్సార్ల అనుసంధానం, మోటార్ కంట్రోల్ మరియు ఆటోమేటిక్ మెకానిజమ్స్ పరిచయం.విద్యార్థులు స్వయంగా చిన్న చిన్న రోబోటిక్ ప్రాజెక్టులు తయారు చేసి, టెస్టింగ్ చేయడం ద్వారా తార్కిక ఆలోచన (Logical Thinking) పెంచుకునే అవకాశం. ప్రోగ్రామింగ్ ద్వారా సెన్సార్లు, యాక్చుయేటర్లను ఎలా నియంత్రించవచ్చో ప్రత్యక్ష ప్రదర్శన.భవిష్యత్ సాంకేతికత అయిన ఎంబెడెడ్ సిస్టమ్స్ (Embedded Systems) మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) ప్రాథమిక అంశాలపై నైపుణ్యం. కంప్యూటర్‌లో చేసే డిజిటల్ డిజైన్‌ను భౌతిక నమూనాగా (Physical Prototype) మార్చే విధానం.3ణ మోడలింగ్, వివిధ పరికరాల రూపకల్పన మరియు కస్టమ్ ప్రోటోటైపింగ్‌లో 3ణ ప్రింటింగ్ వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ.సైద్ధాంతిక విద్యకు -- ఆచరణాత్మక నైపుణ్యాలకు మధ్య వంతెన పుస్తకాల్లో చదివే సైద్ధాంతిక విజ్ఞానానికి (Theoretical Knowledge), పరిశ్రమల్లో అవసరమయ్యే వాస్తవిక సాంకేతిక పరిజ్ఞానానికి (Practical Skillo) మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి, నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు ల్యాబ్ ఆన్ వీల్స్ ఒక అద్భుత వేదికగా ఉపయోగపడుతుందన్నారు.జిల్లాలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాలలను ఈ వాహనం క్రమబద్ధంగా సందర్శిస్తుందని, ప్రతీ విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టవర్తి ఆర్డీఓ సువర్ణ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ, సీడాప్ (SEEDAP) జేడీఎం సూర్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (DIO) చెన్నకేశవ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష

అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 06 :



అనంతపురము నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత రావు మంగళవారం సాయంత్రం తన ఛాంబర్‌లో అందరు ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు మరియు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు శానిటేషన్‌కు సంబంధించిన పనులలో కూడా సంబంధిత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. పనుల అమలులో ఎటువంటి నిబంధనల ఉల్లంఘనకు తావు ఉండకూడదని, నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు, డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అతి త్వరలో జూమ్లా ఆటోలు అందుబాటులోకి రానున్నాయని, అవి అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం వినియోగిస్తున్న ప్రైవేట్ ట్రాక్టర్ల సేవలను నిలిపివేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. రానున్న రోజుల్లో ఈ-ఆటోలు (E-Auto) కూడా అందుబాటులోకి రానున్నాయని కమిషనర్ జస్వంత రావు తెలియజేశారు నగర అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, పనులను నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఽ నాజు (FAC) షాకీర్ హుస్సేన్, డివ్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కృష్ణారావు, సుభాష్, దాక్షాయని, వెంకటసుబ్బయ్య, సత్యనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ దేవశంకర్, డ్రాఫ్ట్స్ మెన్ శరత్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇన్‌చార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710